


వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 26, మే 2026 16 పేజీలు



# కాళేశ్వరస్య స్మరణం.. సర్వపాప వినాశనం..

కాళేశ్వరంలో 5వ రోజు ముంచెత్తిన భక్తకోటి...! 2లో















# కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం..

త్రివేణి సంగమ తీరాన ఆధ్యాత్మిక వైభవం...!
కాళేశ్వరంలో 5వ రోజు ముంచెత్తిన భక్తకోటి...!
సరస్వతి అంత్య పుష్కరాలకు పోటెత్తిన జనం..!
5వ రోజుకు చేరిన పుష్కర వేడుకలు..
త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న ఆరు రాష్ట్రాల భక్తులు..
సోమవారం శివునికి ఇష్టమైన రోజు కావడంతో దానధర్మాల్లో నిమగ్నమైన భక్తులు..
ప్రకృతి ధర్మాన్ని చాటిచెబుతున్న పుష్కర స్నానాలు..
అంతర్వాహిని సరస్వతి నదిలో నీరాజనాలు....





మహదేవపూర్, మే 25, ప్రభాతవార్త కాళేశ్వర నివాసోవా..కాళేశ్వర నీరిక్షణం, కాళేశ్వరస్య స్మరణం సర్వపాప వినాశనం... అని స్తుతిస్తూ భక్తులు త్రివేణి సంగమ తీరాన పవిత్ర సరస్వతి అంత్య పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. 5వ రోజు త్రివేణి సంగమం భక్తుల రాకతో కిక్కిరిసిపోతోంది. సువిశాలంగా విస్తరించిన త్రివేణి సంగమంలో భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు చేరుకున్నారు. అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానమాచరించిన భక్తులు పుణీతులై నీరాజానాలు అర్పిస్తున్నారు. 5వ రోజు కూడా భక్తుల తాకిడీ తీవ్రంగా పెరగడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సేవలందించే విధుల్లో నిమగ్నం అయింది. త్రివేణి సంగమంలో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్ల వద్ద భక్తులు నది లోపలకు వెళ్లకుండా ఉండేందుకు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు బారికేడ్లు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలను, బోట్లు అందుబాటులో ఉంచిన అధికారులు భక్తులు ప్రమాదాలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు.పుష్కర నదికి మొదటి 12 రోజుల్లో ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఆ ప్రత్యేకతననుసరించి భక్తులు దానం చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని పురణాలు చెప్తున్నాయి. ప్రకృతిలో భాగమైన నదుల వద్ద సహజత్వాన్ని పెంపొందించేందుకు భక్తులు కూడా చొరవ తీసుకోవాలన్న సంకల్పంతోనే హైందవ ఆచారాలు పాటించాల్సి ఉంటుంది. ప్రాకృత్య ధర్మానికి మించింది మరోటి లేదన్నది చేతల్లో చూపించేందుకే పూర్వీకులు ఈ సాంప్రాదాయాలను కొనసాగించే వారు. పుష్కర నది తీరంలో దానం చేయాలని పురణాలు వివరించాయి. సోమవారం శివునికి ఇష్టమైన రోజు కావడంతో పుష్కర సరస్వతి ఒడిలో పుణ్య స్నానాలు చేసిన భక్తులు దానాలు చేయడం మంచిదని చెప్తున్నాయి. 5వ రోజైన సోమవారం తెలంగాణ, ఏపీ, చత్తీస్ గడ్, ఒడిషా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో పుష్కర స్నానం ఆచరించేందుకు భక్తులు కాళేశ్వరం చేరుకున్నారు.











# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



దుగ్గొండి, మే 25, ప్రభాతవార్త

గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, మందులు, రవాణా సౌకర్యం అదిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించే విధంగా చేయాలన్నారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బయటికి వెళ్లేముందు తలపాగా చుట్టుకొని వెళ్లాలన్నారు. చల్లటి పానియాలు నరతాగవద్దన్నారు. అనంతరం సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు, హన్మకొండ రజిత, సరళ, తదితరులు పాల్గొన్నారు.

# పొదుపులతో ఆర్థిక అభివృద్ధి సాధ్యం



నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

పొదుపులతో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాధ్యపడుతుందని సహవికాస వరంగల్ జిల్లా అధ్యక్షులు కాసర్ల జయప్రద అన్నారు. సోమవారం నవతరంగిణి మహిళా పొదుపు సమితి 14వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధిలో మహిళలు పాత్ర ఉందన్నారు. మహిళలు ఆర్థికంగా చైతన్యవంతం కావడం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఘనకులు పిన్నింటి రమాదేవి, మల్లాజీ పావని, బొంపల్లి సుష్మ, బూరుగు సుజాత, గట్టి సుజాత, గోవిందుల స్వప్న, కంచర్ల శోభ, నిల్లెడ హైమావతి, తీరాల లక్ష్మి, ఎడెల్లి రాధా, వనపర్తి రమాదేవి, గేగల శ్రీలత, రామగిరి మంజుల, మాడి శోభ, పిట్టల రేణుక, గట్ల ఉమాదేవి, గాండ్ల కర్ణ, శ్రీ లింగాల శ్రీదేవి, వనజ, ఎస్కే, హాస్య, స్వప్న, సునీత, తదితర సంఘాల అధ్యక్షులు ఘనకులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కోనాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, నేటి ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి సంక్షేమ అభివృద్ధి ఫలాలు సహకారంతో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య గోపాల్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, సర్పంచ్ మైదమ్ రాకేష్, ఉప సర్పంచ్ మండల నర్సింహ రావులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కళ్ళేపు రాజశేఖర్, పురం మల్లయ్య, కీసరి రమేష్, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్, గుగులోత్ నాని, వార్డు సభ్యులు నవీన్, రాకేష్, శ్రీకాంత్, రాములు, అనిల్, లింగ మూర్తి, జ్యోతి, సుజాత, శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

మండలంలో మృతుల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు. చెన్నారావుపేట మండలం బోజర్వు, పుల్లయ్యబోడు గ్రామాలకు చెందిన కార్యకర్తలు పైరాల సమ్మయ్య నరేష్‌లు మరణించగా సోమవారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరి వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సర్పంచ్ కంది శ్వేతా క్రిష్ణ చైతన్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, భోజరువు పుల్లయ్య బోడు సర్పంచ్లు సతీష్, సుగుణ, ఈర్య నాయక్, మాజీ సర్పంచ్ సుందర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలయ్య, మాజీ అధ్యక్షుడు రాధారపు బిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

గణపురం, మే 25,ప్రభాతవార్త,



గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కొడారి సాంబయ్య (52) వడదెబ్బ తో ఆదివారం మృతి చెందాడు. వివరాల ప్రకారం సాంబయ్య రోజువారి లాగా గొర్రెల మంద ను మేతకు తీసుకువెళ్లాడు. ఈ క్రమంలో ఎండ తీవ్రతకు తట్టుకోలేక చిన్నమాటూ సమీపంలో పంట చేనులో మృతి చెందాడు, సాయంత్రం కావడంతో తోటి గొర్రె కాపరులు ఎటు చూసినా సాంబయ్య కనపడకపోవడంతో తోటి కాపరీలు ఇంటికి వచ్చారు. రాత్రి సమయం కావడం సాంబయ్య ఇంటికి రాకపోవడంతో మృతుని భార్య రమ. కుమారుడు మహేష్. గొర్ల మంద వద్ద పడుకున్నాడని అనుకున్నారు,. ఈ క్రమంలో సోమవారం అటువైపు బహిర్భూమికి వెళ్లిన వారికి పంట చేనులో పడి ఉండడంతో గమనించి అక్కడికి వెళ్లి చూడగా సాంబయ్య మృతిచెంది ఉన్నాడు. దీంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు భోరుమన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నాడు,

## వడదెబ్బ సోకి వ్యక్తి మృతి.

చిట్యాల, మే 25 ప్రభాతవార్త:



వడదెబ్బ సోకి గంద్రపల్లి సదయ్య (58) అనే వ్యక్తి సోమవారం మృతి చెందినట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. ఎస్సై తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి వరంగల్ జిల్లా కిరా వరంగల్ మండలం బుధవార పేటకు చెందిన గంద్రపల్లి సదయ్య తన వృత్తి పనిలో భాగంగా మండలంలోని నవాబుపేట గ్రామంలోని సబ్ స్టేషన్ పని నిమిత్తం కాంట్రాక్టర్ వద్దకు వచ్చినట్లు చెప్పారు. పని ముగించుకుని తిరిగి వస్తుండగా వడదెబ్బ సోకి అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. గమనించిన స్థానికులు వెంటనే 108 వాహనంలో మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుడి సోదరుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త



వడదెబ్బతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకు చెందిన భూక్య నరేష్ అనే వ్యక్తి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. గత నాలుగు రోజులుగా ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురయ్యాడన్నారు. ఈ క్రమంలో సోమవారం ఆరోగ్యం విషమించి మృతిచెందాన్నారు. మృతుడికి భార్య ఉందన్నారు. కాగా వడదెబ్బతో మృతిచెందిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## వ్యవసాయ బావిలో పడి మహిళ మృతి

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

మండలంలోని రంగంపల్లి గ్రామానికి చెందిన తోట రజిత అనే మహిళా వ్యవసాయ బావిలో పడి మృతిచెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నూతన గృహ ప్రవేశం విషయంలో భార్య భర్తల విషయంలో గొడవ రావడంతో పక్కింటి వారు సర్దిచెప్పారు. ఆదివారం రాత్రి అందరు కలిసి నిద్రిస్తున్న క్రమంలో రజిత పక్కలో నుండి పోయి బావిలో పడింది. ఉదయం కనిపించక పోవడంతో గ్రామ శివారు వ్యవసాయ బావిలో పరిశీలించగా శవమై తెలిసింది. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# సరస్వతి అంత్య పుష్కరాల్లో వైభవంగా జానపద భజన..

*. భక్తులను మంత్రముగ్ధులను చేసిన లోకకళా వికాస పరిషత్ ప్రదర్శన..! దేవాదాయ శాఖ, వరంపరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక హే నరస్వతి ఘాట్ వద్ద 25 మంది కళాకారులతో అద్భుత ప్రదర్శన... డాక్టర్ లింగశ్రీనివాస్ బృందం ఆధ్యాత్మిక ఆవిష్కరణ..*

. మహదేవపూర్, మే 25, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా, పరంపరా ఫౌండేషన్ సమన్వయంతో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ కళా వైభవంలో సోమవారం సరస్వతి ఘాట్ వద్ద నిర్వహించిన ప్రత్యేక జానపద భజన కార్యక్రమం ఘనంగా ప్రదర్శించబడింది. డాక్టర్ లింగశ్రీనివాస్ ఆధ్వర్యంలో లోకకళా వికాస పరిషత్ సమర్పిస్తున్న ఈ జానపద భజన కార్యక్రమంలో 25 మంది కళాకారులు పాల్గొన్నారు. ప్రాచీన జానపద వాయిద్యాలను వినియోగిస్తూ సంప్రదాయ భజనను ఆవిష్కరించే ఈ అరుదైన కళారూపం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నవవిధ భక్తి మార్గాలలో ఒకటైన భజన సంప్రదాయాన్ని సజీవంగా నిలబెట్టే ఈ ప్రదర్శన ఆధ్యాత్మికతతో పాటు జానపద సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న డాక్టర్ లింగశ్రీనివాస్ ఆలిండియా రేడియో బీహై గ్రేడ్ ఆర్టిస్ట్‌గా ప్రసిద్ధి పొందారు. అమెరికా, కువైట్, మలేషియా తదితర దేశాల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై అనేక ప్రదర్శనలు ఇచ్చిన ఆయన, కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం నుండి జానపద ప్రదర్శన కళల్లో ఎంఏ , ఎంఫిల్ , పీహెచ్‌డి పట్టాలు పొందిన ఆయన ప్రస్తుతం ప్రభుత్వ డైట్ కళాశాలలో ఫ్యాకల్టీగా సేవలందిస్తూ, తెలంగాణ సాంస్కృతిక సారథిగా కొనసాగుతున్నారు. జానపద కళల అభివృద్ధి కోసం గత 25 సంవత్సరాలుగా లోకకళా వికాస పరిషత్ ద్వారా అనేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, యువతలో సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుతున్నారు. ఈ బృందంలో రిథమ్ ప్యాడ్‌పై నవీన్ కుమార్, కీబోర్డ్‌పై వేణు, డ్రమ్స్‌పై రఘు, టీమ్ మేనేజర్‌గా లింగ మాధవి పాల్గొన్నారు. ఈ జానపద భజన కార్యక్రమం పుష్కరాలకు విచ్చేసిన భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడంతో పాటు తెలంగాణ జానపద కళా వైభవాన్ని ప్రతిబింబిస్తోంది.




## కాటారం గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఖాళీల భర్తీ..**

**పది పూర్తి చేసిన గిరిజన బాలురు అర్హులు**

కాటారం, మే 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాల నందు 202627 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సోమోజి సోమవారం ప్రకటనలో తెలిపారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి (ఆర్సీఓ) టి.హరిసింగ్ ఆదేశాల మేరకు ఈ ప్రవేశాల ప్రక్రియను చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కళాశాలలోని ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన అర్హులైన గిరిజన విద్యార్థులు (బాలురు) ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ పదో తరగతి మార్కుల మెమో, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కళాశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యతో పాటు వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామని, కాబట్టి గిరిజన ప్రాంతాల విద్యార్థులు గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ప్రిన్సిపాల్ సోమోజి ప్రకటన ద్వారా కోరారు.

## పాలీసెట్ -2026 అడ్మిషన్ కౌన్సిలింగ్ నోటిఫికేషన్ విడుదల

**రేపటి నుంచి ప్రారంభం**

**డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం**

కాటారం, మే 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లొమా స్థాయి ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీపాలీసెట్ -2026 కౌన్సిలింగ్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ రేపటి నుండి ప్రారంభం కానుంది.ఈ కౌన్సిలింగ్ ద్వారా సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజినీరింగ్, మైనింగ్, కెమికల్, ఫుడ్ టెక్నాలజీ, టెక్స్టైల్, ప్లాస్టిక్ టెక్నాలజీ తదితర విభాగాల్లో డిప్లొమా కోర్సుల్లో విద్యార్థులు ప్రవేశం పొందవచ్చు. ఈ కోర్సులు పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడతాయన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్‌ను టీజీ పాలీసెట్ హెల్ప్ లైన్ సెంటర్‌గా గుర్తించారు. ఇక్కడ విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, ఆప్షన్ ఎంట్రీ, సాంకేతిక సహాయం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఏం. రాజ్ కుమార్ మాట్లాడుతూ... పాలిటెక్నిక్ డిప్లొమా విద్య పరిశ్రమలకు అనుసంధానమైన నైపుణ్యాలను అందిస్తుందన్నారు. టీజీ పాలీసెట్ ద్వారా విద్యార్థులు తక్కువ ఖర్చుతో మంచి కోర్సులు, కాలేజీలు ఎంచుకునే అవకాశం పొందుతారన్నారు. కాటారం హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని అని తెలిపారు.



# గురుశిష్యుల ఆత్మీయ కలయిక

**17 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి చేరిన నాటి మిత్రులు**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల మహదేవపూర్ 20072009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

మహదేవపూర్, మే 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 20072009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. చదువు పూర్తి చేసుకుని విడిపోయిన మిత్రులంతా సుమారు 17 సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకే చోటుకు చేరుకోవడంతో కళాశాల ప్రాంగణంలో పండుగ



వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఒకరినొకరు పలకరించుకుంటూ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య గడిపారు. ఈ కార్యక్రమానికి నాటి కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావుతో పాటు అధ్యాపక బృందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. జువాలజీ అధ్యాపకులు యాకుబ్, ఇంగ్లీష్ అధ్యాపకులు కృష్ణయ్య, తెలుగు అధ్యాపకులు శ్రీనివాస్ శర్మ, బాటనీ రామకృష్ణ, ఫిజిక్స్ అధ్యాపకులు తిరుపతి, కెమిస్ట్రీ అధ్యాపకులు రామకృష్ణ, ఇంగ్లీష్ అధ్యాపకులు పురుషోత్తంలను శాలువాలు, పూలమాలలతో సత్కరించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ.. నాటి విద్యార్థులు నేడు సమాజంలో వివిధ రంగాల్లో స్థిరపడటం చూడటం ఎంతో గర్వంగా ఉందన్నారు. విద్యార్థి దశలో జరిగిన నవ్వులు, అల్లరి పనులు, క్లాస్ రూమ్ ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ నాటి మిత్రులు భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కలిసి ఉంటూ, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంగల రాజేంద్రా చారి, ప్రణీత, సౌమ్య, భాను చందర్, దిలీప్ కుమార్, నాగరాజు, నవీన్, నాగరాజు, ఎల్.ఆర్.వి , సంపత్, ప్రశాంత్, రాకేష్, మినహాజ్, సురేష్, శ్వేత, భవాని, ప్రవళిక, మాధవి, కవిత, మహేష్, అనూష, మానస తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణే లక్ష్యం

**చిరుధాన్యాలు, ఆకుకూరలు తప్పనిసరి**

**పోషకాహారంపై సీడీపీఓ రాధిక అవగాహన**

**అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా మహిళా వారోత్సవాలు**

కాటారం, మే 25, ప్రభాతవార్త



మహదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కాటారం మండలం ఎర్రగుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం మహిళా వారోత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. మే 25 నుండి 30వ తేదీ వరకు నిర్వహించబోయే ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ సీడీపీఓ రాధిక హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా తక్కువ ఖర్చుతో లభించే పోషకాహార పదార్థాలను మహిళలు తమ దైనందిన జీవితంలో ఎలా ఉపయోగించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత (అనీమియా) ప్రధాన సమస్యగా మారిందని, దీని నివారణకు సరైన ఆహార నియమాలు పాటించడమే ఏకైక మార్గమని ఆమె స్పష్టం చేశారు. స్థానికంగా లభించే పచ్చని ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా పోషకాహార లోపాన్ని పూర్తిగా నిర్మూలించవచ్చని ఆమె పిలుపునిచ్చారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, ప్రొటీన్లు అందాలంటే ప్రతిరోజూ తీసుకునే భోజనంలో పాలు, గుడ్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.



వీటితో పాటు సాంప్రదాయ చిరుధాన్యాల (మిల్లెట్స్) వాడకాన్ని పెంచడం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రదర్శించిన వివిధ రకాల పోషక విలువలు గల ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం ఆహార వైవిధ్యం, ఆరోగ్యకరమైన జీవన శైలి, మంచి ఆహార అలవాట్లపై అక్కడికి వచ్చిన మహిళలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శివరాణి, స్థానిక వార్డు మెంబర్ రాజబాబు, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, అనసూయ, కేంద్రం హెల్పర్లు, స్థానిక గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నేతకాని సేవ ఫౌండేషన్

**అనాథ కుటుంబానికి నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేత**

**గంటగూడెంలో మృతురాలు సారక్క కుటుంబానికి భరోసా**

**మేమున్నామంటూ పరామర్శించిన ఫౌండేషన్ సభ్యులు**

కాటారం, మే 25, ప్రభాతవార్త

విపత్కర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకుంటూ నేతకాని సేవ ఫౌండేషన్ తన ఉదారతను చాటుకుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గంటగూడెం గ్రామానికి చెందిన బౌతు సారక్క (55) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. సోమవారం ఆమె దశదిన కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతకాని సేవ ఫౌండేషన్ సభ్యులు ఆ కార్యక్రమానికి హాజరై, బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి మృతురాలు బౌతు సారక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ నిమిషం పాటు మౌనం పాటించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి ఫౌండేషన్ తరఫున మానవతా దృక్పథంతో చేయూత వాదోడుగా నిలిచారు. బాధిత కుటుంబ సభ్యులకు ఒక రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు మరియు నగదు రూపంలో ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారుస్తూ.. ఏం భయపడకండి, మీకు ఏ కష్టం వచ్చినా మేమున్నాం.. ధైర్యంగా ఉండండి అంటూ కొండంత భరోసానిచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సాయం చేసిన ఫౌండేషన్ నిర్వాహకులను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో నేతకాని సేవ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గాలి సడువలి, కార్యదర్శి దొంగిరి రవి, బీరెల్లి చిన్న రాజయ్య, సలహాదారులు గజ్జల రాజేందర్, గంట సమ్మయ్య, గౌరవ అధ్యక్షులు కొండగొర్ల బానయ్య, కొండ తిరుపతిలతో పాటు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గంటగూడెం గ్రామస్థులు పాల్గొన్నారు. .



## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు



**రఘునాథపల్లి, మే 25 ప్రభాతవార్త :**

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని, అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో కలిగిఉండాలని స్టేషన్‌ఘన్పూర్ ఏసిపి భీమ్‌శర్మ, రూరల్ ఎడబెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం రఘునాథపల్లి, లింగాలఘణపురం మండలాల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ తహసీల్దార్ దగ్గర బైండోవర్ చేశారు. అనంతరం వారుమాట్లాడుతూ ప్రజల రక్షణతోపాటు వారికి భద్రత కల్పించడం, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు ముందున్నారన్నారు. ఎవరైనా ప్రజాజీవానికి భంగం కలిగించినా, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా చర్యలుతప్పని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాకేష్‌రెడ్డి, ఎస్ఐ నరేష్‌యాదవ్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందచేత



**తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త :**

తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన పింగిలిగాలిరెడ్డి అనారోగ్యంతో నాలుగురోజుల క్రితం మృతిచెందగా, మండల్‌రెడ్డి సంఘం తరుపున భాధిత కుటుంబాణ్ణి సోమవారం పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబానికి అన్నిరకాలుగా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పింగిలి రాజిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, అర్జుల మధుసూదన్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, వెంకటిరెడ్డి, జైపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవనానికి భూమిపూజ



**నర్మెట, మే 25 ప్రభాతవార్త :**

నర్మెట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మహిళాసంఘాలకు భవన నిర్మాణంకోసం భూమిపూజ చేశారు. 20సంవత్సరాల నుంచి మహిళాసంఘాల సమావేశాలు అద్దె చెల్లించుకుంటూ వివో సమావేశాలు నడిపించుకోవడం జరిగింది కానీ ఈ ప్రభుత్వం మహిళాసంఘాలకు భవన నిర్మాణంకోసం రూ.10లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి, ఏపిఎం ప్రమీల మాట్లాడుతూ మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొలెపాకస్వామి పంచాయతీ కార్యదర్శి ఖాజా నసిరుద్దీన్ సంఘాల అధ్యక్షులు ప్రజ్ఞాపురం లావణ్య, లలిత, ప్రజ్ఞాపురం వరలక్ష్మీ, సీసీ శ్రీనివాస్, సిసిలు దన్నారపు రంజిత్, గంగం లత, చిర్ర రజిత, కొత్త కల్పన, మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రఘునాథపల్లి, మే 25 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో 2004-05 పదవతరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమం అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాల గుర్తు చేసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరిస్తూ, సన్మానం చేశారు. ఈసందర్భంగా వారి ఆశీర్వాదాలు తీసుకుని ఆత్మీయత సభ విజయవంతంగా పూర్తిచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మధ్యబోయిన కుమార్, బత్తినీ అజిత్, బక్కసురేష్, సంతోష్, గద్దంశ్రీమ, వజ్జరాజు, హరినాథ్, రమేష్, మల్లేష్ ఇదే బ్యాచ్‌కి చెందిన గ్రామసర్పంచ్ అశోక్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన



**నర్మెట, మే 25 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం అంగన్వాడి సెంటర్లో ఆహార వైవిధ్యం గురించి గర్భిణీలకు, బాలింతలకు పిల్లల తల్లులకు ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ జంక్‌ఫుడ్ నిషేధం, నూనె తక్కువవాడటం, తక్కువఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాల వాడడంవల్ల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ప్రతీరోజు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పప్పులు, వాడాలని తెలిపారు. వాటిలో ఐరన్, కాల్షియం, విటమిన్స్ అందుతాయని, తల్లులతో పోషణ యజ్ఞం చేయించారు. గర్భిణీలకు బాలింతలకు ఏఎన్ఎం ఐరన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజితకుమారీ, సృజన, శోభాదేవి, విజయలక్ష్మీ, స్వరూపరాణి, ఏఎన్ఎంలు సుల్తానా బేగం, కరుణ, మంగ, చంద్రకళ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## వెల్దండలో రైతుల ఆందోళన



**నర్మెట, మే 25 ప్రభాతవార్త :**

నర్మెట మండలం వెల్దండలో సోమవారం రైతులు రైతువేదిక వద్ద ఆందోళన చేశారు. త్వరగా తమ ధాన్యం కొనుగోలుచేసి తరలించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. నెల రోజులుగా వందలమంది రైతుల ధాన్యపురాశులు ఉన్నాయని, లారీలురాక ధాన్యం కొనుగోలు జరగడంలేదని, వర్షాలువచ్చే అవకాశం ఉండడంతో రైతులు తీవ్రఆందోళన చెందుతున్నామని తెలిపారు. అధికారులు వెంటనే రెండుమూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారం దిశగా పాలకవర్గం

**తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త :**



తరిగొప్పుల లోని ఐకేపీసెంటర్‌ని సందర్శించి రైతుల సమస్యలను గ్రామసర్పంచ్ అర్జులజ్యోతి మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గం అడిగి తెలుసుకున్నారు. రైతులు అధర్యపడవద్దని, ప్రతీగింజని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యాన్ని సరఫరా చేసేందుకు లారీలసమస్య ఉన్నమాట వాస్తవమేనని, ఉన్నత అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యకు తగిన పరిష్కారం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్, వార్డు సభ్యులు ధరావత్ రాజేష్, ఖాతా విజయ్, ఎర్రవెల్లి కుమార్, ఖాతా అజయ్, చెన్నూరి ఉపేంద్ర దినాకర్, చెన్నూరి సబినా సుధాకర్, దామేర సునీతసృజన్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పందుగ కనుకయ్య, కాంగ్రెస్ జిల్లాసెక్రటరీ బ్యాంగి శివాజీ, ఎస్సిసెల్ అధ్యక్షుడు ఎర్రవెల్లి పోషయ్య, సినియర్ నాయకులు పింగిలి ఇంద్రారెడ్డి, దామేర లూకా, సిరిగిరి దాసు, దామేరా జోసెఫ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రఘునాథపల్లి, మే 25 ప్రభాతవార్త :**



ప్రభుత్వం ఏర్పాటుచేసిన పిఎసిఎస్, ఐకెపి ధాన్యంకొనుగోలు విషయంలో జిల్లాఅధికారులు, సివిల్ సప్లయ్ అధికారుల తాత్సారం చేయడంవల్ల రైతులు కొనుగోలుకేంద్రాల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుసంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. సోమవారం కంచనపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డితో కలిసి సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడ చూసినా సరియైన రవాణా సౌకర్యంలేక వందలాది బస్తాలు కుప్పలుగాపెట్టి ఉన్నాయని, రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి ఎందుకు అర్థంకావడం లేదని ఆమె మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు వేగవంతంచేసి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మూడు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్ర మాన్ని నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిసాయన్న, సోమయ్య, కావటియాదగిరి, హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీ, కందుకూరు మల్లేష్, ప్రవీణ్, గుండె సుధాకర్, దావీదు, పసుల దానియేలు, పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాల పై పోలీసుల దాడులు

**నెల్లికుదురు మే 25 ప్రభాతవార్త :**

మండలంలోని కాశ్య తండా గ్రామ పంచాయతీ శివారు, ధర్మ తండాలో గుడుంబా స్థావరాల పై ఎస్సై చిర్ర రమేష్ బాబు నేతృత్వంలో ఆదివారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు చేశారు రూ"20 వేల విలువ చేసే 50 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని రూ"10 వేల విలువ చేసే 1,000 లీటర్ల పానకం ధ్వంసం చేసి గుడుంబా కాస్తున్న ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో తమ పోలీసు సిబ్బంది తో ప్రత్యేక దాడులు నిర్వహించామని ఈ దాడిలో పట్టుబడ్డ 1 బానోత్ నరేష్ బానోత్ సురేష్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగించే గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లాలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. పోలీసులు చేపడుతున్న గుడుంబా నిర్మూలన చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

## కరెంట్ షాక్‌తో గొర్రె మృతి

**ఇనుగుర్తి, మే 25, ప్రభాతవార్త:**

మండలంలోని హుమ్లా తండాలో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ షాక్‌తో ఓ గొర్రె ప్రాణాలు విడిచింది. తండాలో దుర్గమ్మ పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది కరెంట్ అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కొత్త లైన్‌కు జంపర్ కలిపే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వైర్లను తప్పుగా కనెక్ట్ చేయడంతో విద్యుత్ స్తంభాలకు ప్రవహించింది. అదే సమయంలో అక్కడికి నీరు తాగేందుకు వచ్చిన మూగజీవి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనలో తనకు రూ.12 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని బాధితుడు ఇస్లావత్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, పంచాయతీ సిబ్బంది స్వతహాగా కనెక్షన్ ఇచ్చే క్రమంలో చేసిన పొరపాటు వల్లే ఈ ప్రమాదం జరిగిందని విద్యుత్ శాఖ ఏఈ రాజు స్పష్టం చేశారు.

# డీ సీల్టేషన్‌ను రద్దు చేయాలి

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్.**
**సొసైటీల ద్వారా పాత పద్ధతిలోనే ఇసుక ర్యాంపుల నిర్వహణ జరపాలి.**
**ఏజెన్సీ వనరుల ఆదాయాన్ని ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కేటాయించాలి.**



**వెంకటాపురం ప్రభాతవార్త** ఏజెన్సీ అడవులలోని ఖనీజ సంపదను, సహజ వనరులను బడా కార్పోరేట్ శక్తులకు, పెట్టుబడుదారులకు తాకట్టు పెట్టి, ఆదివాసి గిరిజన అభివృద్ధి అంధకారం లోకి నెట్టేలా, కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో వ్యవహరిస్తున్నాయని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ ఆరోపించారు. ఆలుబాక కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల మహాసభకు హాజరై మాట్లాడుతూ, దేశంలోని మోదీ ప్రభుత్వం తన మిత్రులైన అదానీ, అంబానీ, బడా పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చేందుకు, దేశంలోని అడవి ప్రాంతాలలో దాగి ఉన్న ఖనిజసంపదను కొల్లగొట్టేందుకు, వేల ఎకరాల అడవులను గుండు గుత్తాగా ధారధత్తం చేస్తున్నారని వాపోయారు, ఏజెన్సీ 1/70, పేసా చట్టాలు, అటవీ సంరక్షణ, జంతు వన్య ప్రాణుల సంరక్షణ చట్టాలన్నీ నిర్వీర్యం అవుతున్నాయని అన్నారు. అటవీ సంపదను దేశ మూల వాసులకు, ప్రజలఅభివృద్ధికి ఉపయోగించి, ప్రజల జీవన ప్రమాణాలు మెరూపరచాల్సిన ప్రభుత్వాలు దేశంలోని బడా పెట్టుబడిదారుల లాభాల కోసం పనిచేస్తూ దేశ ప్రజలను, ఆదివాసీల అస్తిత్వాన్ని కను మరుగయ్యేలా పాలక ప్రభుత్వాలు వ్యవ హరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గ్రామాలలో కనీస మౌలిక అవసరాలు (రోడ్లు, నీరు, కరెంటు, విద్య, వైద్యం )కల్పించ డంలో ప్రభుత్వాలు విఫల మవు తున్నాయని తెలిపారు. ఏజెన్సీ వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆదివాసులకు ఖర్చు చేయకుండా, రాష్ట్రంలోని ఇతర అవసరాల కోసం ఖర్చు పెడుతూ ఆదివాసీలను మోసం చేస్తున్నాయని అన్నారు. ఏజెన్సీ వనరుల ఆదాయాన్ని ఏజెన్సీ ప్రాంతా అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో వెంకటాపురం మండలంలో లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను దోపిడికి ప్రభుత్వ యంత్రాంగ డి సిల్టేషన్ పేరు చెప్పి వెంకటాపురం మండలంలో అనుమతులు లేని సుమారు 15 కిలోమీటర్ల మేర గోదావరిలో ఇసుకను కొల్లగొట్టేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇసుక దోపిడి మాఫియాలు పూనుకున్నాయని అన్నారు. డీ సీల్టేషన్ వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి, మండలం లోని ఆదివాసి, ఇతర పేద రైతుల వ్యవ సాయాలకు, త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఏర్పడతాయని, ప్రజలకు తెలియ చేశారు. భవిష్యత్ తరాలకు వారి జీవ వైవిద్యం ప్రమాద పరిస్థితుల్లోకి నెట్టవేయబడతాయని, వెంటనే డిసిల్టేషన్ ద్వారా ఇసుక రవాణా చేసే ప్రయత్నాలను రద్దుచేసి, పాత పద్ధతిలోనే సొసైటీల ద్వారా ఇసుక ర్యాంపులు నిర్వ హించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆదివాసి ప్రజానీకాన్ని ఏకం చేసి ప్రత్యక్ష పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వెంకటాపురం నూతన మండల కమిటీని, అధ్యక్షులుగా పూనెం చందు, కార్యదర్శిగా కాపుల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం మండల కమిటీ సభ్యులు, ఇర్ప శ్రీను, కుంజ నారాయణ, కొర్స వంశి, సోలం నరసింహాస్వామి, మిడం నాగేష్, మడకం చందర్రావు బొగ్గుల వెంకట నారాయణతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై గిరిజనేతరుల కన్ను

**కబ్జాలపై రెవెన్యూ శాఖ మిన్న.**
**గిరిజనేతరుల అక్రమ ప్రవేశాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ డిమాండ్.**
**ఆశ్రమ బాలికల పాఠశాల వెనుక ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ కబ్జాలను తక్షణమే నిలిపివేయాలి.**
**రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించాలి.**
**ఆక్రమణ భూములను వెంటనే ఖాళీ చేయించాలి.**
**ప్రభుత్వ భూమిని అధికారికంగా ఆకులవారి ఘణపురం ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు కేటాయించాలి.**
**హద్దులు నిర్ణయించి రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలి.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**
ఏటూరునాగారం మండలం ఆకులవారి ఘణపురం గ్రామంలోని ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల వెనుక ఉన్న విలువైన ప్రభుత్వ భూమిపై కొంతమంది గిరిజనేతరులు కన్నేసి అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఏటూరునాగారం మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి రెవిన్యూ అధికారుల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన బాలికల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి దారుణం అన్నారు. గిరిజనుల హక్కులపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి పై మండి పడ్డారు. విద్యార్థి నులు ఆడు కునేందుకు సరైన మైదానం కూడా లేదని, భవిష్యత్తులో అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలు, ల్యాబ్‌లు నిర్మించేందుకు కూడా స్థలం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. "షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనుల హక్కులను కాపాడాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరం అన్నారు. గిరిజన బాలికల విద్య కోసం ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమిని గిరిజనేతరులు కబ్జా చేయడానికి ప్రయత్నించడం వెనుక అధికారుల చీకటి ఒప్పందం ఉందన్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ కబ్జాలను అడ్డుకోకపోతే గిరిజన సంఘాలను ఏకం చేసి భారీ ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తాం అన్నారు. భూమి అన్యాక్రాంతం జరిగితే బాధ్యత అధికారులదే అవుతుంది అన్నారు. రెవెన్యూ గిరిజన సంక్షేమ శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించి, పాఠశాల వెనుక ఉన్న ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ కబ్జాలను తక్షణమే నిలిపివేయాలని అన్నారు. ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయించా లని, మొత్తం భూమిని అధికారికంగా ఆకులవారి ఘణపురం ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు కేటాయించాలని, హద్దులు నిర్ణయించి రక్షణ బోర్డులు ఏర్పాటు చేయాలని అధి కారులను కోరారు. భవిష్యత్తులో గిరిజనేతరుల అక్రమ ప్రవేశాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎట్టి రాజబాబు, జిల్లా సహాయ కార్యదర్శి వట్టం సురేష్, మండల ఉపాధ్యక్షులు కోరం సుధాకర్, పిట్టల నాగేష్, ప్రధాన కార్యదర్శి ఈసం పణికుమార్, చాట్ల విజయ్, బొగ్గం శివకుమార్, పలక నర్సింగరావు, తాటి నాగేష్, చింత లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# ములుగులో ఘనంగా అంగన్‌వాడీ కేంద్ర ప్రారంభం

**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సీఎం వర్చువల్ ప్రారంభం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 25:** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక్తలో భాగంగా ములుగు జిల్లాలో దేవగిరిపట్నం1 అంగన్‌వాడీ కేంద్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి ప్రేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి దేవగిరిపట్నం సర్పంచ్ శ్రీమతి విస్లవత్ పూలమ్మ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి విలువైన స్థలాన్ని విరాళంగా అందించిన దాత శ్రీ సానికొమ్ము రోషి రెడ్డిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బాలాజీ, ములుగు ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీమతి కె. శిరీష, సెక్టార్ సూపర్వైజర్లు అనంతలక్ష్మి, రమాదేవి, కమరున్నీసాబేగం, సరస్వతి, జూనియర్ అసిస్టెంట్ సంపత్ పాల్గొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది విజయలక్ష్మి, జి. కవిత, ఎల్. కవిత, ఆయా జే. రోజా కార్యక్రమ ఏర్పాట్లలో చురుకుగా వ్యవహరించారు. వర్చువల్ ప్రారంభోత్సవాన్ని వీక్షించేందుకు గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, ముందస్తు విద్యాభివృద్ధికి ఈ కొత్త అంగన్‌వాడీ కేంద్రం ఎంతో దోహదపడుతుందని అధికారులు తెలిపారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి**
**.కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 25:** జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేడుకలు జరిగే ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ సరఫరా, కూర్చునే సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని, అగ్నిమాపక శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య సిబ్బంది, అంబులెన్స్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పీ కిశోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వార్థ రాజకీయాల కోసం "మంగపేట"ను బలి చేయొద్దు

## వలస గిరిజనేతరుల కుట్రలకు సాధారణ ప్రజలు మోసపోవద్దని ఆదివాసీ సంఘాల సూచన.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మే 25:** మంగపేట మండల షెడ్యూల్డ్ ఏరియా హోదాపై కొందరు స్వార్థపరులైన వలస గిరిజనేతరులు దశాబ్దాలుగా కోర్టు వివాదాలు సృష్టిస్తూ మండల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆదివాసీ ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. రాజకీయ ఆధిపత్యం, అక్రమ ప్రయోజనాల కోసం సాగుతున్న ఈ కుట్రల్లో సాధారణ గిరిజనేతరులు భాగస్వాములు కాకూడదని విజ్ఞప్తి చేశాయి.ఆదివాసీ ఉద్యోగుల, సాంస్కృతిక , సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చుంచుపల్లిలో ఆదివాసీ ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1973లో కొందరు గిరిజనేతరులు మంగపేట మండల షెడ్యూల్డ్ ఏరియా హోదాపై కోర్టులో కేసు వేయడంతో అనిశ్చితి పరిస్థితులు ప్రారంభమయ్యాయని తెలిపారు. అనంతరం కొందరు వలస గిరిజనేతరులు తమ రాజకీయ స్వార్థాల కోసం కేసును పదేపదే సాగదీస్తూ 50 ఏళ్లుగా అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవగా, అదే వర్గాలు సుప్రీంకోర్టును ఆశ్రయించి ఎన్నికలు నిలిపివేశాయని పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఎన్నికలను అడ్డుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు వర్గాలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులు, సాధారణ గిరిజనేతరులు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ప్రజల్లో అపోహలు సృష్టించి విభేదాలు రెచ్చగొట్టడం సమాజానికి మంచిది కాదన్నారు. షెడ్యూల్డ్ ఏరియాస్‌కు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులు, రాజ్యాంగ పరిరక్షణలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఉద్దేశపూర్వకంగా లిటిగేషన్లు కొనసాగించడం తగదని అన్నారు.గౌరవ హైకోర్టు నాలుగు సార్లు



ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చినప్పటికీ, మళ్లీ మళ్లీ కేసులు వేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలే ఉన్నాయని విమర్శించారు. మండలంలో జరిగిన ప్రధాన అభివృద్ధి అంతా ట్రైబల్ సబ్ ప్లాన్ (గిళీశి) నిధులతోనే జరిగిందని గుర్తు చేశారు.ఒకవైపు గిరిజన నిధులతో లబ్ధి పొందుతూ, మరోవైపు అదే వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. రాజకీయ ఆధిపత్యం, అక్రమ సంపాదనలను కాపాడుకోవడానికి కొందరు ఆడుతున్న "చదరంగంలో" సాధారణ గిరిజనేతర సమాజం మోసపోవద్దని కోరారు.ఈ సమావేశానికి ఆదివాసీ ఉద్యోగుల, సాంస్కృతిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కొండ చెంచయ్య అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య, రాష్ట్ర నాయకులు పొదెం కృష్ణ ప్రసాద్, గొప్ప సమ్మారావు, జిల్లా నాయకులు జె. రవి, మద్దెల నాగేశ్వరరావు, గుండం పురుషోత్తం, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు ఎన్. లక్ష్మణ్‌రావు, డబ్బుల ముత్యాలరావు, తోలెం రామకృష్ణ, మోడెం వెంకన్న, తాటి నాగరాజు, తిరుమలరావు, కొమరం రవి, గొప్ప చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోష్ చట్టం మహిళలకు రక్షణ

### మహిళల పై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు.

### కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 25:** పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించేందుకు రూపొందించిన పోష్ చట్టం (పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013) ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మహిళలను వేధిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో "మహిళల భద్రత - రక్షణ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోష్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు గౌరవంగా, భయభ్రాంతులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించడం ప్రతి కార్యాలయ బాధ్యత అని అన్నారు. పోష్ చట్టం మహిళా ఉద్యోగుల హక్కులను పరిరక్షించే కీలక చట్టమని పేర్కొన్నారు.ప్రతి కార్యాలయంలో 10 మందికి పైగా ఉద్యోగులు ఉంటే అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఎదిది) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వేధింపులకు గురైన మహిళలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతూ, బాధ్యులపై నిర్దేశిత గడువులోపు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. మహిళా ఉద్యోగుల భద్రతకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. షీటీమ్స్, భరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ.. జిల్లాలో మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోష్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు."బాల్య వివాహం - బతుకు ఆగం" నినాదంతో బాల్యవివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పోష్ చట్టం, పోషకాహారానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జీ, సంపత్ రావుతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన దత్తత సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. మహిళా భద్రతపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల ద్వారా ఐదుగురికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు

### బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

### అర్హులకు పారదర్శకంగా కారుణ్య నియామకాలు

### ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు......



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, మే 25:** ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన ఐదుగురికి ములుగు జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ నియామకాలతో సంబంధిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు.ఏ. వెంకటలక్ష్మిని వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో,పి.భానును ములుగు మండల పరిషత్ కార్యాలయంలో, డి.హరీష్‌ను ఏటూరు నాగారం మండల పరిషత్ కార్యాలయంలో,పి.వంశీకృష్ణను వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో, పి.సునీతను తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్డీవో వెంకటేష్, డీఎస్పీ కిషోర్, జిల్లా అధికారులు, సీడీపీఓలు, మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## రామప్పలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సరస్వతి పుష్కర భక్తులకు సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీని ఆలయ కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్ప ను సందర్శించే భక్తులకు విజయవాడ పట్టాణానికి చెందిన కోనేటి ఏడుకొండలు దుర్గశ్రీలక్ష్మి దంపతులు పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా 12 రోజులపాటు రామప్పలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పిస్తున్నామని ఈవో భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, ఆలయ సిబ్బంది సంతోష్, దామోదర్, రత్న కుమారి, టూరిస్ట్ గైడ్ విజయ్ కుమార్, టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్, అరుణ్, పురావస్తు శాఖ, గార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు

## మంగపేట కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్ష పదవి నాకు ఇవ్వండి

గాజర్ల రాజు.



మంగపేట మే25 ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని నాటి నుండి నేటి వరకు పార్టీని పట్టుకొని పార్టీ ఆదేశాల మేరకు పనులను చేస్తూ వసున్నాను అని గాజర్ల రాజు తెలిపారు. మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయుటకు ప్రతి గ్రామంలో ఉన్న దళిత ప్రజలను ఏకం చేస్తూ నా వంతుగా నేను రావటం జరిగింది . ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ మండల అధ్యక్షులుగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూడా నేను పనిచేయడం జరిగింది. ఈనాడు ఉండవడిన పల్లికొండ యాదగిరి ఆధ్వర్యంలో కూడా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తూ వస్తున్నాను జరగబోయే కాంగ్రెస్ పార్టీ మండల స్థాయిలో కమిటీలు వేసి ఉండగా ఆ కమిటీ లోని మండల ఎస్సీ సెల్ కమిటీ లో మండల అధ్యక్షుని పదవి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధిష్టానం నాకు సహకరిస్తాదని పార్టీ ఆదేశాల మేరకు పార్టీలో క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నా వంతుగా నేను ప్రయత్నం చేస్తానని కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీకి స్థానిక మండల కమిటీ నాయకులకు కోరుకుంటున్నాను అని గాజర్ల రాజు అన్నారు.

## మహిళా సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ సరిత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 25:** మండలంలోని కోయగూడ గ్రామ పంచాయతీ పరిధి లోని రాంనగర్ గ్రామం లో మహిళ సంఘల సమావేశల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మహిళ సంఘం భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం సర్పంచ్ పోరిక సరిత నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గార గాంధీ వార్డ్ సభ్యులు గద్దె జయకృష్ణ, వంకాయల లత, ఓజ్జల స్వప్న, సందు గోందు సౌందర్యరమేష్, ఐకెపిసిసి సరోజన, వివో అధ్యక్షులు గొర్ల పల్లి సత్యవతి, మహిళలు వివో ఏ అనిల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సెలవుల్లోనూ సృజనల సందడి

**: కమలాపూర్‌లో ఘనంగా సమ్మర్ క్యాంప్ ముగింపు**

**..కమలాపూర్: ప్రభాత వార్త..**

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్, కమలాపూర్ వేదికగా ఈ నెల 11 నుంచి 25 వరకు నిర్వహించిన 15 రోజుల సమ్మర్ స్పెషల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఈ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. నిపుణులతో ప్రత్యేక శిక్షణ: ఈ క్యాంపులో వివిధ రంగాల నిపుణులు విద్యార్థులకు విలువైన శిక్షణ అందించారు. హనుమకొండ రిషి చిత్రకళా అకాడమీకి చెందిన రజనీకాంత్ డ్రాయింగ్‌లో, ఎంజేపీ డాన్స్ టీచర్ శరత్ క్లాసికల్ డాన్స్‌లో, ఎం. త్రివేణి సంగీతంలో మెళకువలు నేర్పించారు. ధర్మసాగర్ ఎస్‌జీటీ శ్రీనివాస్ లైఫ్ స్కిల్స్‌పై మోటివేషన్ క్లాసులు నిర్వహించగా, రోబోకులం ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు డ్రోన్ పనిచేసే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. అలాగే జె. అపర్ణ ఆర్ట్ క్రాఫ్ట్, క్లాత్ డిజైనింగ్‌లో, పీడీ రాజు క్రీడలు, ఆటలపై, యోగా టీచర్ రాజు యోగాసనాలు, సూర్య నమస్కారాలపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ప్రతి



అంశాన్ని ఎంతో ఆసక్తిగా, ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకున్నారు. ముగింపు వేడుకలో సందడి: చివరి రోజు నిర్వహించిన ముగింపు వేడుకలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఖిజయ జయహే తెలంగాణఖి పాట, నృత్యాభినయం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉపసర్పంచ్ శ్రీను, వార్డు సభ్యులు మల్లారెడ్డి, తిరుపతి, కీర్తన, రామ్ శెట్టి రాజయ్య, జేఏసీ సంపత్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి. వీరేశం, తిరుపతి, పీడీ రాజు, అపర్ణ, మహేందర్‌తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెలవులను సద్వినియోగం చేసుకుని నూతన నైపుణ్యాలు నేర్చుకునేలా ఇలాంటి క్యాంపులు ప్రతి ఏటా నిర్వహించాలని తల్లిదండ్రులు కోరారు

# ధర్మపురంలో వి.వో భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ధర్మసాగర్, మే 25 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మపురం గ్రామంలో వి.వో బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమాదేవి రఘోతం రెడ్డి, ఉపసర్పంచ్ గొట్టం రవివర్మ, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఏఈ నిఖిల్, పంచాయతీ కార్యదర్శి బి. భాస్కర్ హాజరై



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఈ భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# దళితవాడల్లో దగా నాసిరకం సీసీ రోడ్లు

**పది రోజుల్లోనే పగుళ్లు.**

**.ఆత్మకూరు ప్రభాత వార్త మే 25**

దళితుల అభ్యున్నతి కోసం ఎస్సీ కాలనీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను చూస్తే కాంట్రాక్టర్ కక్కుర్తి, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతుంది. దళితుల అభివృద్ధి, ఎస్సీ కాలనీల సౌకర్యాల కోసం ప్రభుత్వం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం బయటపడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎస్సీ కాలనీల్లో నిర్మించిన సీసీ రోడ్లు పూర్తై పట్టుమని పది రోజులు కూడా కాకముందే పగుళ్లు ఏర్పడుతుండటంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల నిర్మాణంలో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, పనులు నాసిరకంగా జరిగాయని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా రోడ్లకు ఇరువైపులా వేయాల్సిన మట్టిని కూడా వేయలేదని దీంతో రోడ్ల అంచులు బలహీనంగా మారి త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని చెబుతున్నారు. దళిత వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన నిధులతో చేపట్టిన పనుల్లోనే



ఈ స్థాయి నిర్లక్ష్యం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంట్రాక్టర్ కక్కుర్తి, ప్రజాప్రతినిధులు, అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని ఆరోపిస్తున్నారు. "రోడ్లు పూర్తై పది రోజులు కూడా కాకముందే పగుళ్లు వస్తే ఇవి కనీసం పది నెలలు అయినా నిలుస్తాయా?" అంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పనుల నాణ్యతపై విచారణ జరిపి, నాసిరకంగా నిర్మించిన రోడ్లను పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

# మహిళవారోత్సవాల సందర్భంగా మహిళా భవనం ప్రారంభం

**ఆత్మకూరు ప్రభాత వార్త మే 25**

మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో మహిళా వారోత్సవాల సందర్భంగా పార్వతి గ్రామ సంఘం మహిళా భవనం గ్రామ సర్పంచ్ తడకనిరజ ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా సర్పంచ్ నిరజ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గ్రామ సంఘాలు కీలకంగా పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి, పొదుపు సంఘాల ద్వారా అభివృద్ధి సాధిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, సంఘ కార్యకలాపాల నిర్వహణకు ఈ మహిళా భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుజాత, సీసీ రజిని సిఏలు సూరం రాధా, తాటిపర్తి పద్మ, బుద్ధి రజిత, కిన్నెర రమాదేవి, గ్రామ సంఘ సభ్యులు, మహిళలు, ఉప సర్పంచ్ ప్రేమ్ చందు, ప్రజాప్రతినిధులు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ గ్రామస్థులు పాల్గొన్నారు.






# ముగిసిన పీఎం శ్రీ వేసవి శిక్షణ శిబిరం

**ధర్మసాగర్, మే 25 (ప్రభాతవార్త):**



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో మే 11 నుంచి 25 వరకు నిర్వహించిన 15 రోజుల పీఎం శ్రీ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి గిరి రాజు గౌడ్, మండల విద్యాధికారి రామ్ ధన్, ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా హాజరై మాట్లాడారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు యోగా, కంప్యూటర్, కుట్టుపని, తెలుగు నీతి కథలు, డ్రాయింగ్, ఇండోర్, అవుట్‌డోర్ క్రీడలు తదితర అంశాల్లో శిక్షణ పొందారని శిబిరంలో నేర్చుకున్న విషయాలను ఇంటి వద్ద కూడా నిరంతరం అభ్యసిస్తే అవి మరింత బాగా గుర్తుంటాయని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలనే ప్రభుత్వ లక్ష్యం ఈ శిబిరం ద్వారా నెరవేరిందన్నారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్న అంశాలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన ఇన్స్ట్రక్టర్లు, ఇన్‌చార్జిలు, బోధనేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ బి మహేష్, ఉపాధ్యాయ బృందం సభ్యులు జ్యోతి, స్వర్ణలత, తులసి, సత్య, చారి, పీడీ శ్రీనాథ్, పీఎం శ్రీ వేసవి శిక్షణ శిబిర ఇన్స్ట్రక్టర్లు యోగ పొలుమారి ప్రఫుల్ల కుమార్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ మచ్చ గిరి శ్రావణి, కుట్టుపని రమాదేవి, తెలుగు అనిల కుమారి, బోధనేతర సిబ్బంది ధనుంజయ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



**కమలాపూర్: ప్రభాత వార్త..**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సోమవారం మండుటెండలో చెమటోడ్చి పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ వనజ కళాధర్ సల్లా ప్యాకెట్లు పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలోని పెద్ద చెరువులో పూడికతీత పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు స్వయంగా వెళ్లిన సర్పంచ్, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు నీరసించకుండా ఉండేందుకు చల్లని సల్ల ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, "గ్రామానికి ఊపిరి పోస్తున్నది మీ శ్రమే. మీ చేతుల మీదుగానే చెరువులు నిండుతున్నాయి, కాలువలు పారుతున్నాయి. ఎండనకా, వాననకా కష్టపడే మీ చెమట చుక్కలే మన గ్రామానికి నిజమైన సంపద" అని కొనియాడారు. "ఉపాధి హామీ అంటే కేవలం కూలీ పని కాదు, అది గ్రామ నిర్మాణ యజ్ఞం. మీరు తీసే ప్రతి పార మట్టి గ్రామ అభివృద్ధికి వేసే ఒక ఇటుక. మీ ఆరోగ్యం మాకు ముఖ్యం. వేసవి తాపాన్ని తట్టుకుని పనిచేస్తున్న మీకు మేము ఎప్పుడూ అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చారు. సర్పంచ్ చూపిన ఆప్యాయతకు ఉపాధి కూలీలు హర్షం వ్యక్తం చేశారు. కష్టాన్ని గుర్తించి చల్లని సల్ల అందించడం ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధి కూలీల సంక్షేమానికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మక్క, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలు పోషకాహారంపై శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి మే25 ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా న్యూట్రిషన్ మిషన్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలకమని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఫుడ్ క్యాంపిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. స్వయం సహాయక గ్రూప్ సభ్యుల తో ప్రోటీన్ విటమి హెల్తి ఫుడ్ తయారీ చేసి వాటి యొక్క ప్రయోజనాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.



జిల్లాలో నిర్వహించిన పోషకాహార అవగాహన కార్యక్రమాలు, వంటల పోటీలు, గర్భిణీల ఆరోగ్య పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గర్భిణీలు తరచుగా హెమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ మాత్రలతో పాటు విటమిన్‌సి అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్థానికంగా లభించే మిల్లెట్స్, పప్పుధాన్యాలు, ఆకుకూరలు వంటి పోషకాహార ఆహారాలను ప్రతిరోజూ ఆహారంలో భాగం చేసుకోవాలని మహిళలకు సూచించారు. పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గణేష్ డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి బి. రాజమణి, వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, మెప్మా డిఎంసి రేణుక అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సఫాయి కార్మికులకు సేఫ్టీకిట్లు, జూన్ 2 న అందజేయాలనిఉత్తర్వులు

### కార్యదర్శులకు ఎంపీఓ ఆదేశం

గీసుగొండ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జూన్ 2 న గీసుగొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు రక్షణ కిట్లను పంపిణీ చేయాలని గీసుగొండ మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్ పంచాయతీ కార్యదరదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి సోమవారం వెలువడిన ఉత్తర్వుల మేరకు గీసుగొండ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ నిత్యం శ్రమిస్తూ గ్రామాల పరిశుభ్రతకు పాటుపడే మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు . పంచాయతీ నిధులతో కొనుగోలు చేయాల్సిన ఈ సేఫ్టీ కిట్లలో ప్రత్యేక దుస్తులు, బూట్లు, చేతి గ్లోవ్స్, కొబ్బరి నూనె, సబ్బులు ఇతర వస్తువులను గ్రామ సభలలో జూన్ 2వ తేదీన స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ కిట్లను కార్మికులకు తప్పనిసరిగా అందచేయాలనీ ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎలాంటి లోటు, పాట్లు లేకుండ నిర్ణత సమ్నయలోపు కొనుగోలు చేసి అందచేయాలని, విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయహెచ్చరించారు.

## చదువుకు అండగా, భవిష్యత్తుకు భరోసాగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

గీసిగొండ ప్రభాతవార్త



మచ్చాపురం గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని సుష్మ స్వరాజ్ కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల చదువు కొనసాగుతుందా లేదా డాక్టర్ అవ్వగలనా లేదా అనే సందేహంలో ఉన్న సమయంలో, దేవుడిలా అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి లు ఆ విద్యార్థిని జీవితంలో ఆశాకిరణంలా నిలిచారు...మొదటి సంవత్సరం రూ.50,000/ రెండవ సంవత్సరం మరో రూ.50,000/ ఆర్థిక సహాయం అందిస్తూ, చదువు పూర్తయ్యే వరకు ప్రతి సంవత్సరం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆ విద్యార్థినిభావోద్వేగంగా మాట్లాడుతూ మా పేదరికం కారణంగా నా చదువు ఎలా కొనసాగుతుంది అని చింతిస్తున్న వేళ అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి దేవుడిలా వచ్చి నాకు అండగా నిలిచారు. వారి సహాయం నాకు కొత్త నమ్మకం ఇచ్చింది. ఇప్పుడు నేను కూడా సమాజానికి సేవ చేసే మంచి డాక్టర్‌గా ఎదగాలని లక్ష ్యంగా పెట్టుకున్నాను అని తెలిపారు...అదే సమయంలో తన మనసులోని అభిప్రాయాన్ని పంచుకుంటూ...ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి చేరాలి. ఇప్పటికే ఎంతోమందికి అండగా నిలుస్తున్న అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి లు ఇంకా అత్యున్నత స్థాయిలో ఎదగాలని మరి ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. ఒక విద్యార్థి చదువుకు చేయూత ఇవ్వడం అంటే ఒక సమాజానికి భవిష్యత్తును కల్పించడం అని అర్థం.

## కాళేశ్వరంలో వైభవంగా సరస్వతి అంత్య పుష్కరాలు

### ఐదో రోజుకు చేరిన భక్తుల రద్దీ...

### పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు..

### ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు

### తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల ఐదో రోజు సందర్భంగా కాళేశ్వరానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పుణ్యనదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీ కొనసాగుతున్నప్పటికీ, ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భక్తులకు తాగునీరు, శానిటేషన్, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అలాగే భక్తులు సహకరించి, అధికారులు సూచనలు పాటిస్తూ పుష్కర స్నానాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏదేని అస్వస్థతకు గురైతే వెంటనే 108, అత్యవసర వైద్య సేవల కేంద్రాల్లో వైద్య సేవలు తీసుకోవాలని తెలిపారు.

## మానేరులో అక్రమ ఇసుక దందాకు బ్రేక్...!

### ఐదు ట్రాక్టర్లను పట్టుకున్న కొయ్యూరు పోలీసులు

మలహార్ రావు, మే 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని మానేరు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో పట్టుకొని కేసు నమోదు చేశారు. అనంతరం ట్రాక్టర్లను సీజ్ చేసి కొయ్యూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా మానేరులో గాని ఇతర వాగులలో అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో కొయ్యూరు ఎస్సై 2 రాజన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, కానిస్టేబుల్ మధు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## ట్రస్మా జాయింట్ సెక్రటరీగా పంచకం నర్సయ్య నియామకం

వరంగల్ సిటి మే25 ప్రభాతవార్త



వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నగరంలోని రంగశాయిపేటకు చెందిన అరవింద పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పంచకం నర్సయ్య నియామకమయ్యారు. నగరంలోని హంటర్ రోడ్డులో గల జెఎస్ఎం పాఠశాలలో సోమవారం జరిగిన ట్రస్మా వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పంచకం నర్సయ్య జిల్లా జాయింట్ సెక్రటరీగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పంచకం నర్సయ్య మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాపై నమ్మకంతో నా నియామకానికి సహకరించిన ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగొమ్ముల రమేష్ రావు, జిల్లా అధ్యక్షుడు చల్లా నాగార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాశెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జోన్ అధ్యక్షుడు సింగారపు రాజు, ప్రధాన కార్యదర్శి బాలవారి సుధీర్, కోశాధికారి అశోక్, రాష్ట్ర, జిల్లా, జోన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా సంఘాల భవనాల శంకుస్థాపన వీక్షించిన గీసుగొండ మహిళలు

గీసుగొండ ప్రభాతవార్త.



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ,ప్రగతి మండల సమైక్య ఆధ్వర్యంలో గీసుగొండ మండలంలో నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా సంఘాలకు 8 వేల భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఎల్కుర్తి హవేలీ, ఊకల్ హవేలీ గ్రామాలలో ముఖ్యమంత్రి మహిళా సంఘాల భవన శంకుస్థాపన కార్యక్రమాన్ని వర్చువల్ గా వీక్షి ంచడం జరిగింది. జిల్లాస్థాయిలో డీసీసీ సమావేశ మందిరంలో జరిగిన లైవ్ టెలికాస్ట్ కూడా గీసుగొండ మహిళలు అన్ని గ్రామాల నుండి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వరలక్ష్మి, మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, పర్యవేక్షి ంచారు. ఎల్కుర్తిలో గ్రామ సర్పంచ్ దివ్యభారతి, ఉకల్ ఉపసర్పంచ్ జన్ను సుధాకర్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, నర్సయ్య, వివో ఏలు జయలతా, సునంద పద్మ లలిత, లావణ్య, స్రవంతి, రెండు గ్రామాల హిళలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు .

## ఎనుమాముల మార్కెట్ కు 5 రోజుల సెలవు

వరంగల్ సిటి మే25 ప్రభాతవార్త

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కు బుధవారం నుండి వరుసగా 5 రోజుల సెలవులు రానున్నాయి. ఎండ తీవ్రత నేపథ్యంలో బుధవారం వారాంతపు యార్డ్ బందు. కాగా గురువారం బక్రీద్ కావడంతో ప్రభుత్వ సెలవు అని తెలిపారు. రాష్ట్రం లో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా శుక్రవారం రోజు సెలవు కోరుతూ కార్మిక నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ విజ్ఞప్తి మేరకు బందు ప్రకటించారు. అలాగే శనివారం వారాంతపు యార్డ్ బందు, ఆదివారం వారంతపు సెలవులు నేపథ్యంలో మార్కెట్ 5రోజులు బంద్ ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. కాబట్టి రైతులు ఇట్టి విషయాన్ని గమనించి 5 రోజులు సరుకులు తీసుకొని రావద్దని, మార్కెట్ లో ఇబ్బందులు పడకూడదని అధికారులు రైతులకు విజ్ఞప్తి చేశారు. మార్కెట్ తిరిగి సోమవారం పునః ప్రారంభం అవుతుందని రైతులు గమనించాలని కోరారు.

# అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధితశాఖల జిల్లా అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న జరుపుకొనే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో రవికిరణ్, మునిసిపల్ కమిషనర్‌లు, వివిధశాఖల సంబంధిత జిల్లా అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**- సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి..: కలెక్టర్**

ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజావాణిలో 550మంది నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రంగారావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాకేంద్రంలోని సాయినగర్‌కు చెందిన దివ్యాంగుడైన కంకల రాజమల్లయ్యకు ప్రజావాణి కార్యక్రమంలో ప్రభుత్వం తరుపున ఉచితంగా మూడుచక్రాల మోటరైజ్డ్ స్కూటీని కలెక్టర్ అందచేశారు.

## జనగామ వార్త



## జనగామలో పోలీసుల విస్తృత తనిఖీలు



**జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చట్టాలను గౌరవించాలని వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ సూచించారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు జనగామ చౌరస్తాలో పోలీసులు భారీగా వాహనాల తనిఖీ కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. డీసీపీ రాజమహేంద్రనాయక్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో జనగామ సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు పోలీసు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా చౌరస్తాగుండా వెళ్లే అన్ని వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిసునతన్న వారిపై ప్రత్యేక దృష్టిసారించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. అక్రమ రవాణా నియంత్రణ, నిషేధిత వస్తువుల గుర్తింపు, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా అనుమానాస్పద వ్యక్తులను విచారించారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ చట్టాలను గౌరవించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజావాణికి భారీ స్పందన



**జనగామ, మే 25 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలు మూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజావాణిపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనంగా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసి పోయింది. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో ప్రజలుపెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విని సంబంధిత శాఖలకు వెంటనే పంపిస్తూ పరిష్కార చర్యలు చేపట్టారు. అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో కొంతసేపు క్యూలైన్లు పెరిగినప్పటికీ, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలను క్రమబద్ధంగా పంపిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఎండాకాలం ఉక్కపోత మధ్య కూడా ప్రజలు తమ వెంట తెచ్చుకున్న దరఖాస్తులను విసనకర్రల్లా ఉపయోగించుకుంటూ క్యూలైన్లలో వేచిచూశారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన స్పందిస్తూ, పారదర్శకంగా పరిష్కారాలు అందిస్తున్న అధికారుల పనితీరుపై పలువురు ప్రజలు సంతృప్తి వ్యక్తంచేశారు.

## ముగిసిన వేసవి శిబిరాలు




**కొడకండ్ల, మే 25 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని ఆదర్శపాఠశాలలో వేసవి శిక్షణశిబిరం ముగిసినట్లు ప్రిన్సిపాల్ భానుప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 15రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణాశిబిరం సోమవారంతో ముగిసిందన్నారు. ఈ శిబిరంలో విద్యార్థులకు ప్రతీరోజు క్రీడలలో, యోగ ప్రత్యేకశిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతీరోజు లైబ్రరీలోని పుస్తకాలు అందిస్తూ వారిలోని పఠనాశక్తిని పెంపొంచడం జరిగిందని వివరించారు. పర్యావరణ విద్యపై ప్రతీరోజూ అనేక రకాల వీడియోలుప్లే చేస్తూ వారికి పూర్తిగా అవగాహన కల్పించినట్లు, పర్యావరణ ప్రాముఖ్యతను, దాన్ని కాపాడుకునే విధానాన్ని ప్రత్యేకంగా పాటలద్వారా తెలియజేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రతీఒక్కరికి వారి అభిరుచికి అనుగుణంగా కంప్యూటర్‌పై శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ క్యాంపు ఇన్‌చార్జిగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్, కళాశాల యోగటీచర్ దండెంపల్లి సోమయ్య విద్యార్థులకు ప్రత్యేకశిక్షణ అందించారు. ఈ15రోజులు కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రసాద్ శిక్షణను పర్యవేక్షిస్తూ విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా అనేక విషయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతీవిద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు.

## వీధికుక్కల భయంతో వణుకుతున్న ప్రజలు

### - ఐదుగురిపై కుక్కల దాడి

### - గాయాలతో ఆస్పత్రులకు బాధితుల పరుగులు

**బచ్చన్నపేట, మే 25 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు గ్రామంలో వీధికుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామానికి చెందిన బండపురుషోత్తం, యాదగిరి, పాకాల బాలమల్లయ్య, ఎల్లయ్య, జగదీష్‌లపై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడిచేసి కాళ్లు, చేతులు, వీపు, ముఖంభాగాల్లో తీవ్రంగా కరిచినట్లు బాధితులు తెలిపారు. కుక్కలను తరిమేందుకు ప్రయత్నించినా అవి భయపడకుండా మరింతగా దాడిచేశాయని చెప్పారు. గ్రామవీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు ప్రజల్లో తీవ్రభయాందోళనలు కలిగిస్తున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో వాహనదారులను వెంబడిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట కుక్క కాటుకు గురైన ఘటనలు జరుగుతుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులసంఖ్య పెరుగుతోందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ ప్రమాదంలో గేదెమృతి.. చిన్నారులకు గాయాలు

**బచ్చన్నపేట, మే 25 ప్రభాతవార్త :**




విద్యుత్ ప్రమాదంలో ఒక గేదెమృతి చెందగా, ముగ్గురు చిన్నారులకు స్వల్పగాయాలైన సంఘటన బచ్చన్నపేట మండలం మన్‌సాన్‌పల్లి గ్రామంలో ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటనకు సంబంధించి బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన గడిచర్ల బిక్షపతి తన వ్యవసాయ భూమిలో ఒంటరిగా గుడిసెలో నివసిస్తూ మిరప పంటను కోతులబారి నుంచి రక్షించేందుకుగాను ఇనుపతీగలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశాడని, ఆ ఫెన్సింగ్‌కు విద్యుత్ మోటార్ స్టార్టర్ ద్వారా కరెంట్ కనెక్షన్ ఇచ్చినట్లు సమాచారం. ఐతే ఈ క్రమంలో పొరుగు రైతుల పిల్లలు చొక్కా హర్షిత, గోపిక, అవినాష్ గేదెను మేపేందుకు పొలానికి వెళ్ళగా అక్కడ విద్యుత్ ప్రవహిస్తున్న ఫెన్సింగ్‌ను గేదె తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందగా, ఘటనలో చిన్నారులు కూడా ఫెన్సింగ్‌కు తగలడంతో కాళ్లపై స్వల్పగాయాలైనట్లు, ప్రస్తుతం వారు ప్రమాదం నుంచి బయటపడ్డారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో యువకుడి దుర్మరణం

**జనగామ, మే 25 ప్రభాతవార్త :**



జనగామ మండలపరిధిలోని చంపక్‌హిల్స్ సమీపంలో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదం స్థానికంగా విషాదాన్ని నింపింది. వేగంగా వెళ్తున్నలారీ ఢీకొనడంతో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నల్ల వెంకటేష్ (24)గా గుర్తించారు. సంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ చెన్నకేశవులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...వెంకటేష్ జనగామలో పరీక్షను రాసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చంపక్‌హిల్స్ సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో యువకుడు రోడ్డుపైనే అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంలో ధ్వంసమైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని ట్రాఫిక్‌ను సర్దుబాటు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

## వేసవి శిభిరం ముగింపు ఉత్సవం

**తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త :**

తరిగొప్పులలోని పిఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో సమ్మర్‌క్యాంప్ ముగింపు ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వేసవి తరగతులలో డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే, యోగా, క్యారమ్స్, కబడ్డి, పాటలు నృత్యాలు నేర్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.మధుసూదన్ రెడ్డి 15రోజులపాటు వేసవి శిక్షణను వినియోగించుకున్న విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఎంఈఓ ఎన్.జానకి మాట్లాడుతూ వేసవి తరగతులలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగపరచుకోవడంతో పాటు సృజనాత్మక, ఏకాగ్రత, శారీరక, మానసిక ఉల్లాసాన్ని కల్పించడంలో ఈ తరగతులు దోహదపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, శిక్షణ తరగతి శిక్షకులు వీరస్వామి, విక్రాంత్, రాంబ్రహ్మాచారి పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి ఐసిడిఎస్ జ్యోతి అన్నారు.ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సంపేట గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్లో ఐసిడిఎస్,వైద్యశాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ నిర్మల హెచ్ఓడి గైనిక్,ఐసిడిఎస్ ఏసిడిపిఓ జ్యోతి మాట్లాడుతూ కిషోర బాలికల నుండే ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేసుకోవడం వల్ల హెచ్ బి శాతం తెలుస్తుందని, రక్తహీనత రాకుండా ఉండడానికి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని,గర్భిణీగా నిర్ధారణ అయిన వెంటనే హెచ్బి శాతం తక్కువగా ఉన్నవారు విటమిన్ ఏ,ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు మునగ ఆకు,అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించుకోవచ్చు అని,కృత్రిమ రక్తం ఎక్కించుకునే కంటే మనం తీసుకునే ఆహారంతో రక్తహీనత నుండి రక్షించుకోవాలని తెలిపారు.తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుంది.కాబట్టి సమతుల ఆహారం తీసుకోవాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు,గ్రుడ్డు ఒక పూట భోజనం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.నిర్మల హెచ్ఓడి గైనిక్,,ఐసిడిఎస్ ఏసిడిపిఓ జ్యోతి,సూపర్ వైజర్ అరుణ,డా.సింధూర, డా.కళ్యాణి ఆర్ఎంఓ,డా.నవీన్, ఆర్ఎంఓ,డా.భార్గవ్, డా.శ్రవణ్ కుమార్,డా.అలేఖ్య, హెల్త్ సూపర్వైజర్ సరోజన, నర్సింగ్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్,అంగన్వాడీ టీచర్స్,ఆశ కార్యకర్తలు,ఐకెపి సిఎల్ఆర్పిలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ

**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**



కాంగ్రెస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం,పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దని, తప్పనిసరిగా బయటకు రావాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచూ వాటర్, మజ్జిగ, జ్యూస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కోరారు.ప్రజల ఆరోగ్యం సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న దొంతి మాధవ రెడ్డి మార్గదర్శకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిప్ప నాగ,నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్,కాంగ్రెస్ నాయకులు మెరుగు కిరణ్,మేడం కుమార్, భూక్య గణేష్, చీకటి శివమణి,షాలోమ్ సాగర్, హరీష్, యువజన నాయకులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బకాయిలు వెంటనే చెల్లించాలని ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల ధర్నా

**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**



సుదీర్ఘంగా పెండింగ్లోనున్న బకాయిలు వెంటనే చెల్లించాలని నర్సంపేట డిపోకు చెందిన విశ్రాంతి ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా చేశారు.ధర్నాకు ముందు అమరుడు నర్సంపేట డిపో డ్రైవర్ కోల శంకర్ గౌడ్ చిత్ర పటానికి పుష్పగుచ్ఛం వేశారు.తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సారధ్య నర్సంపేట డిపో కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డిపో ప్రధాన ద్వారం వద్ద తమకు రావాల్సిన బకాయిల గూర్చి ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్పీఎస్ 2017 ఏరియర్స్ మరియు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు.

మేమంతా 35 నుండి 40 సంవత్సరాల సర్వీస్ నర్సంపేట డిపోలో వివిధ హోదాలలో పనిచేసి రిటైర్ అయినాము,మాకు రావాల్సిన రిటైర్మెంట్ బకాయిలు రానందున చాలా ఇబ్బందిగా ఉన్నది.ముఖ్యంగా ఆర్పీఎస్ 2017 సవరణ ఏప్రిల్ 2024 నుండి సర్వీసులో ఉన్న ఉద్యోగులకు వర్తింపజేయాలని,కానీ రిటైర్ అయి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ మా కష్టార్జితం మా కుటుంబ అవసరాలకు రాకుండా ఎదురుచూస్తూ ఇప్పటికే 289మంది మరణించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యల పరిష్కారం కోసం నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ సూపరింటెండెంట్ ఎన్వీ.రెడ్డికి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ది రవీందర్,ఏ.యాదగిరి స్వామి, ఏపీ.రావు, బి.గోవర్ధన్,పి.సాంబయ్య,ఎండీ.షాబొద్దీన్,ఎస్.సదానందం,డి .స్వామి, డీకే.స్వామి,ఎస్.సంపత్,జి.రమేష్, బి.రవి,ఏ.సాంబయ్య, ఏ.శ్రీహరి, జి.ఎస్. రెడ్డి,సీహెచ్. వెంకటేశ్వర్లు, ఏ.సాంబయ్య, డీపీ.రాజు,ఏ ఎస్పాణి,ఏ.ధర్మయ్య,పీఆర్.రెడ్డి,బీఎస్.సింగ్, ఏ.సోమ్లా,కేఎస్.రావు,ఎస్పీ.పతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నల్లబెల్లి, మే 25, (ప్రభాతవార్త)**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా కమిటీ సభ్యురాలు మార్త సుధ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో కార్మికులు 1015 ఏళ్లుగా పనిచేస్తున్నా ఇప్పటికీ కాంట్రాక్ట్ పద్ధతిలోనే కొనసాగిస్తున్నారన్నారు. 34 నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలు రాక కుటుంబాలను ఎలా పోషించుకోవాలన్నారు. చీపుర్లు, పారలు, గ్లౌజులు, మాస్కులు, గమ్బూట్లు వంటి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం అందించడం లేదన్నారు.

ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో కార్మికులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండలో పనిచేస్తూ వడదెబ్బకు గురవుతున్నారు. తాగునీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మజ్జిగ, విశ్రాంతి సమయం కల్పించడం లేదన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగితే ఆదుకునే వ్యవస్థ లేదన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ పాలసీ లెవ్వు అలాగే కార్మికులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, సేఫ్టీ కిట్లు అందించాలని, ఎండ తీవ్రత దృష్ట్యా పని వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

**నల్లబెల్లి, మే 25, (ప్రభాతవార్త)**

మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బిఆర్ఎస్ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈ పరామర్శలో ముచ్చింపుల తండా సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్,నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, దస్తగిరి పల్లి సర్పంచ్ పులి రమేష్ గౌడ్, కన్నరావుపేట సర్పంచ్ పల్నాటి మూర్తి, సట్ల రమేష్ గౌడ్, కొయ్యల వీరన్న, ముత్యాల కుమార్, సట్ల రామకృష్ణ,కామగాని గంగాధర్ మెడిపెల్లి రాజుగౌడ్, కోటగిరి రంజిత్ గౌడ్,తదితరులున్నారు.




# నర్సంపేట నుండి కాళేశ్వరం ప్రత్యేక బస్సులు

**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో నర్సంపేట డిపో నుండి కాళేశ్వరం అంత్య పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మి తెలిపారు. బస్సు బయలుదేరే సమయాలు ఉదయం 06:00 గంటలకు, ఉదయం 07:00 గంటలకు నడుస్తాయని తెలిపారు.టికెట్ ధరలు పెద్దలకు రూ.330,పిల్లలకు రూ.190 ఉంటాయని తెలిపారు.భక్తులు ఈ ప్రత్యేక బస్సు సదుపాయాన్ని వినియోగించుకొని సౌకర్యవంతంగా ప్రయాణించగలరని ఆమె కోరారు.

# వేసవి సమ్మర్ క్యాంపులో విద్యార్థుల ప్రతిభ



**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**

వేసవి సమ్మర్ క్యాంపులో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు.ప్రతి విద్యార్థికి ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ నర్సంపేట పట్టణంలో సోమవారం జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడియం కాంతారావు నిర్వహించిన ముగింపు వేసవి సమ్మర్ క్యాంప్ నందు ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కుర్ర సారయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 రోజులుగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన గేమ్స్, పేపర్ పై రంగులతో బొమ్మలు,సంస్కృతిక ముత్యాలు,యోగ,పేపర్తో రకరకాల వస్తు తయారీలు,వడవ తరగతి పొందని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు నేర్చుకున్న విద్యార్థులను పరిశీలిస్తూ ప్రభుత్వం కల్పించిన సర్టిఫికెట్ ఇచ్చి విద్యార్థులను చైతన్యపరచారు.ఈ కార్యక్రమంలో పోడెం కాంతారావు,స్వరూప, రాజేష్,స్వామి, కృష్ణయ్య, నాగమణి విద్యార్థులు బాలబాలికలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్

**నర్సంపేట,మే 25,(ప్రభాతవార్త)**



నర్సంపేట ఎమ్మెల్యేకు జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీలను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లుగా 7గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యేకు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లుగా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట),కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట),కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి),జినుకల సంపత్(రామారం),దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య,(లక్నెపెల్లి), దోని కీర్తన,(నర్సంపేట)లకు డ్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్,జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్,శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 40 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 40 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేశారు. పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలకు సమయపాలనతో కూడిన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి తప్పకుండా రశీదు అందజేయాలన్నారు. దీని ద్వారా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించి, నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహించినా, కాలయాపన చేసినా అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి, ఆర్డీవో హరికృష్ణ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**



గణపురం, మే 25,ప్రభాతవార్త,

గణపురం గర్భిణీ స్త్రీలు కిషోర్ బాలికలకు పౌష్టికాహారం అందించాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గణపురం1వ అంగన్వాడి కేంద్రం, బస్వవరాజు పల్లి, అంగన్వాడి కేంద్రంలో తల్లులు, పిల్లలు పోషణ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీ కిషోర్ బాలికలు కు రక్తహీనత పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం పప్పులో ఉండే పోషకాలు గురించి వివరించారు. రక్తహీనత యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ చిరుధాన్యాలు, మిల్లెట్స్ వాడటం పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి, వార్డ్ మెంబర్ పసనూటి సౌమ్య శంకర్ అంగన్వాడి టీచర్లు ఆర్ సరోజన, పి ఇంద్ర, వి శ్రావణి, డి సుశీల, ఎన్ వెంకటరమణ, ఏ దేవకమ్మ, తల్లులు, పిల్లలు ,గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు

## కాళేశ్వరంలో శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ పుష్కర స్నానం

**ముక్తీశ్వరునికి ప్రత్యేక పూజలు..**

**సరస్వతి అంత్య పుష్కరాల వేళ క్షేత్రాన్ని దర్శించిన ఆదిలాబాద్ పీఠాధిపతి**

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త



శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం (ఆదిలాబాద్) పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ యోగానంద సరస్వతి స్వామీజీ సోమవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరాన్ని దర్శించుకున్నారు. సరస్వతి నది అంత్య పుష్కరాల వేడుకల్లో భాగంగా ఆయన సోమవారం పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. నదీ స్నానానంతరం స్వామీజీ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ గర్భాలయంలోని యమధర్మరాజు, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకకల్యాణం కోరి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామీజీ ఆశీస్సులు అందజేశారు. అంత్య పుష్కరాలల్లో పీఠాధిపతి రాకతో కాళేశ్వర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

పలిమెల,మే 25,ప్రభాత వార్త:



మండల పరిధిలోని దమ్మూర్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం గ్రామ సర్పంచ్ రైనేని రాజబాబు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి పని ప్రదేశంలో వారికి అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పని ప్రదేశంలో తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించాలని, అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా ప్రాథమిక చికిత్స పెట్టెను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. కూలీలు ప్రతిరోజూ హాజరు పట్టికలో తప్పనిసరిగా సంతకాలు చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న కనీస వేతన డబ్బులు సక్రమంగా జమ అవుతున్నాయా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. కూలీలందరూ ఈ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సాంబశివుడు, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## భక్తులతో స్వయంగా మాట్లాడి ఫీడ్‌బ్యాక్ తెలుసుకున్న కలెక్టర్

**వైద్య శిబిరాల్లో తక్షణ చికిత్స, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశం**

**నవరత్న మాలా హారతి, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించాలని భక్తులకు పిలుపు...**

**మ్యూజియంలోని శిలా సంపద ప్రాముఖ్యతను భక్తులకు వివరించాలని సిబ్బందికి సూచన**

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త

సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం సరస్వతి ఘాట్ వద్ద భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి ఘాట్ మరియు అత్యవసర వైద్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ భక్తులతో కలిసి ఫోటోలు దిగారు. పుష్కరాల సందర్భంగా నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి మరియు సాంస్కృతిక కార్యక్రమాలను తప్పక వీక్షించాలని భక్తులకు సూచించారు. అనంతరం ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ వైద్యులతో మాట్లాడారు. అత్యవసర సేవల కోసం వచ్చే భక్తులకు తక్షణమే చికిత్స అందించి, పూర్తిగా కోలుకున్న తరువాత మాత్రమే వారిని పంపించాలని వైద్యులకు ఆదేశించారు. అలాగే పుష్కరాలకు విచ్చేసే ప్రతి భక్తునికి ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత మరియు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం మ్యూజియాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడికి వచ్చే భక్తులకు శిలా సంపద యొక్క ప్రాముఖ్యత సమగ్ర సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఆర్వో శ్రీనివాస్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, దేవాదాయ శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బంది పెడుతున్న మిల్లర్లపై తక్షణమే చర్య తీసుకోవాలి

**రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్**

గణపురం, మే 25,ప్రభాతవార్త,

గణపురం రైతులు ఆరు కాలం కష్టపడి పంట పండించి అమ్మడానికి పోతే మిల్లర్లు ఐదు నుండి ఏడు కిలోల కోత అని చెప్పి అన్లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొబ్బాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి కన్నూరి కుమారస్వామి, డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని ఎలాంటి కోత విధించకుండా మిల్లర్లు వద్దు దింపుకోవాలని డిమాండ్ చేశారు, రైతుల ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే. గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,!! మిల్లులు పరిశీలించి మిల్లర్లకు చెప్పిన వారి మాటలను బేఖాతరు చేస్తూ తాలు పేరుతో ఐదు కిలోల కోత విధిస్తేనే దింపుకుంటాము లేని ఎడల మీ వద్దు మీరు తీసుకుపొమ్మని రైతులను!! రైతులను ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు, మిల్లర్లు సిండికేట్ గా మారి ఎక్కడికిపోయినా ఇదే విధంగా రైస్ మిల్లర్లు మాట్లాడుతుండటంతో ఏ దిక్కులేని స్థితిలో రైతులు ఎంతో కోతపెట్టుకొని దింపుకోండి అని బ్రతిమిలాడి పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు, దీనిపై ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని రైతులకు సరైన న్యాయము చేయాలని!! డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలోపి వై ఎల్ నాయకులు పావురాల బిక్షపతి,భూపాలపల్లి జిల్లా రైతు కూలి సంఘం అధ్యక్షులు తాళ్ల రజోకర్ కార్యదర్శి రత్నం రవ్వాలు, తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోను అప్పగించిన ఎస్సై అమూల్య

టేకుమట్ల మే 25 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కుసుంబ తిరుపతి సెల్ పోగొట్టుగా అట్టి సెల్లును. టేకుమట్ల ఎస్సై అమూల్య దొరకబట్టి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. టేకుమట్ల మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కుసుమ తిరుపతి అనే వ్యక్తి తేదీ 06052026 న భద్రాచలం వెళ్ళినప్పుడు భద్రాచలంలో 30 వేల విలువగల అప్పు ఫోన్ పోగొట్టుకున్నారు. అట్టి ఇన్ఫర్మేషన్ టేకుమట్ల పోలీస్ స్టేషన్లో ఇవ్వగా కానిస్టేబుల్ రామకృష్ణ అట్టి ఫోను భద్రాచలంలో వ్యక్తికి దొరికిందని తెలియగా. అట్టి సెల్ ఫోన్ ను తెప్పించి కుసుంబా తిరుపతికి అప్పజెప్పినారు. అనంతరం కుసుంబ తిరుపతి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను దొరక పట్టించిన ఎస్సై అమూల్యకు, కానిస్టేబుల్ రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బేతోలు దళితవాడకు నీటి కష్టాలు

**-నీటి సమస్యను పరిష్కరించాలంటూ**

**కలెక్టరేట్‌లో వినతి**

మహబూబాబాద్ రూరల్,మే25,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని బేతోలు దళితవాడకు నీటి కష్టాలు తీరడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. సోమవారం సంబంధిత సమస్యతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీటిని గ్రామంలోని నీటి ట్యాంకులకు సరఫరా చేస్తున్నా దళితవాడకు మాత్రం ఎలాంటి పైప్‌లైన్



నిర్మాణం చేయలేదని చుక్క నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళితవాడకు త్రాగునీరు అందించాలని అనేక సార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదంటున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం నాటి వెంకటేశ్వర కుంట చెరువులో నాచు పెరుకపోయి ఉన్న బావి నీరు ఈ దళితవాడకు ఆధారమైందని, ఎర్రకుంట చెరువులో కూడా ఒ బావి ఉన్నప్పటికీ వేసవి తాపానికి నీరు అడుగంటి పోయిందని దళితవాడ ప్రజలు త్రాగునీటి కోసం దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని దళితవాడలో ట్యాంక్ ఏర్పాటు చేసి మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్‌బాబా, గద్దపాటి సంతోష్, జినుక ఎల్లయ్య, వెంకన్న, రాజు, సర్వయ్య, హుస్సెన్, వేణు, రమేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## సిబ్బందికి సకల సౌకర్యాలు..

**ఖాతాదారులు కూర్చోవడానికి నేల దిక్కు**

**-సెంట్రల్ బ్యాంక్‌లో సౌకర్యాలు 'నిల్'**

**-సౌకర్యాలేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఖాతాదారులు**

**-కుర్చీలు లేకపోవడంతో కింద**

**కూర్చుంటున్న ఖాతాదారులు**

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రారంభమై సంవత్సరం గడిచినా నేటి వరకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ఖాతాదారులు కొద్ది సమయం కూర్చుందామంటే కుర్చీలు లేక కింద కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఖాతాదారులు వాపోతున్నారు. పేరుకే పెద్ద బ్యాంక్ అని సౌకర్యాలు మాత్రం లేవని నామమాత్రంగా కేవలం ముగ్గురు కూర్చునే చైర్ మాత్రమే ఏర్పాటు చేయడంతో మిగిలిన వారందరూ కింద కూర్చుంటున్నారు. సంబంధిత బ్యాంకుకు ఖాతాదారుల అకౌంట్లు, డిపాజిట్లు కావాలి గాని సౌకర్యాలు వద్దా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఖాతా తీసుకున్న తర్వాత ఎటిఎం కార్డు పిన్ జెనరేషన్‌కు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందనే ఆరోపణలు ఉన్నాయి.

-సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ వివరణ:

సెంట్రల్ బ్యాంక్‌లో ఖాతాదారులు కింద కూర్చోవడంపై మేనేజర్‌ను వివరణ కోరగా కుర్చీల కోసం గత రెండు రోజుల క్రితమే ఇండెంట్ పెట్టామని సమాధానం చెప్పారు.

## రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలి

గార్ల,మే25,(ప్రభాతవార్త):



గార్ల మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో మిగిలిన ధాన్యం, మొక్కజొన్నను వెంటనే తరలించి సత్వరమే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి శీలంశెట్టి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఈ నెల చివరి నాటికి కొనుగోలు కేంద్రాలను మూసివేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో అధికారులు, పిఎసిఎస్ నిర్వాహకులు తక్షణమే స్పందించాలన్నారు. మంత్రి ఆదేశాల ప్రకారం గడువు ముగుస్తున్నందున గార్ల మండల పరిధిలోని రైతుల వద్ద ఇంకా మిగిలి ఉన్న ధాన్యం, మొక్కజొన్న పంటను యుద్ధప్రాతిపదికన సేకరించి మండలంలోని ఏ ఒక్క రైతు నష్టపోకుండా వాటిని వెంటనే మిల్లులకు తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేసి రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయాలని కోరారు.

## నేడు నంగారా భేరి ఆధ్వర్యంలో

## ఛలో ఇందిరాపార్క్

మహబూబాబాద్ టౌన్,మే25,(ప్రభాతవార్త):

నేడు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలుకై నంగారభేరి ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి ఆదివాసి, గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు చెవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జరిగిన ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ మహాసభలో నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన పథకాలలో భాగంగా ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వ విద్యా, ఉద్యోగాల్లో 12శాతం రిజర్వేషన్, అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి గిరిజన కుటుంబానికి 12లక్షల రూపాయలు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇంటి స్థలంతో పాటు ఆరు లక్షలు చెల్లింపు, ఆదివాసి పోడు భూములకు పట్టాలు తదితర హామీలు సాధించుకోవడం కోసం మహా ధర్నాను నిర్వహిస్తున్నామని ప్రతి తండా, గూడెం నుండి లక్షలాది మంది తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్‌నాయక్, భూక్య రతన్‌సింగ్, శంకర్‌నాయక్, దాసు, ఇషాన్‌నాయక్, నారాయణనాయక్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గార్ల పెద్దచెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్

## ప్రాజెక్టు ఏర్పాటు చేయాలి

గార్ల,మే25,(ప్రభాతవార్త):



గార్ల మండల పరిధిలోని పెద్దచెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. సోమవారం సంబంధిత వినతిపత్రాన్ని గార్ల సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్‌తో కలిసి హైద్రాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును మంజూరు చేయడం ద్వారా మండల పరిధిలోని పలు చెరువులు, కుంటలకు సాగునీరు అందుతుందన్నారు. దీంతో చెరువులు, కుంటల కింద ఉన్న 5వేల ఎకరాల పంటకు సాగునీరు అందుతుందని తెలిపారు. స్పందించిన మంత్రి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## చిన్నారుల ఆరోగ్యమే

## భవిష్యత్‌కు బలమైన పునాది

**-అంగన్వాడి వంట కార్యక్రమాల్లో పాల్గొన్న**

**-ప్రభుత్వవిప్ డాక్టర్ రామచంద్రునాయక్**

మరిపెడ,మే25,(ప్రభాతవార్త):

మరిపెడ మండలంలోని 99రోజుల ప్రణాళికలో భాగంగా స్థానిక ఆడిటోరియంలో నిర్వహించిన అంగన్వాడి వంట కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార భోజనాల తయారీ విధానాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. అంగన్వాడి సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందించే సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. మరిపెడ మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రజలకు అవసరమైన ప్రతి సేవను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## 10 కేసులకు మధ్య వర్తిత్వం

## ద్వారా పరిష్కారం

**- మీడియేషన్ న్యాయవాది మల్లారెడ్డికి గుర్తింపు పత్రం జారీ**

మహబూబాబాద్ టౌన్,మే25,(ప్రభాతవార్త):

మధ్య వర్తిత్వం ద్వారా పది కేసులను పరిష్కరించిన మీడియేషన్ న్యాయవాది చెన్న మల్లారెడ్డికి సుప్రీంకోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్టు కమిటీ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా న్యాయమూర్తి అబ్దుల్ రఫీ న్యాయవాది మల్లారెడ్డికి గుర్తింపు పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయవాది మాట్లాడుతూ మధ్యవర్తిత్వము, లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీమార్గంలో పరిష్కరించబడినట్లైతే ఇరు పక్షాలు కేసు గెలిచినట్లేనని రాజీ దిశగా ఇరు పక్షాలను ప్రోత్సహించడంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణ, శ్రీనివాస్, సైదులు తదితరులు ఉన్నారు.



# రోడ్డున పడ్డ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు

**రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలో వద్ద ధర్నాలు**

**సమస్యలు పరిష్కరించాలంటూ డిఎం ఆర్ఎం కలెక్టర్లకు వినతి పత్రాలు**

*మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్టిసి విశ్రాంతి ఉద్యోగులు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా వరంగల్ రీజియన్ లోని 9 డిపోల వద్ద ధర్నాలు నిర్వహించి, డిపో మేనేజర్లకు మెమోరాండం సమర్పించారు. హన్మకొండ లోని వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపోల వద్ద ధర్నా అనంతరం సారధ్య కమిటీ నాయకులు రీజినల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్ కు మెమోరాండం సమర్పించారు. తదనంతరం అక్కడనుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కి మెమోరాండం సమర్పించి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ముఖ్యంగా 2017 పిఆర్సి ఏరియర్స్ ఇంతవరకు ఇవ్వలేదని, డి ఏ ఏరియర్స్, లీవ్ ఎన్క్యాష్మెంట్ డబ్బులు గ్రాడ్యుటి డిఫరెన్స్ అమౌంట్ తో పాటు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మె ఫలితంగా 2021 పి ఆర్ సి డబ్బులు రిటైర్మెంట్ ఉద్యోగులకు అందిస్తామని ప్రభుత్వం తెలిపిందని వెంటనే 2021 కి సంబంధించిన అన్ని రకాల ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని సారధ్య కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఆర్టీసీ యాజమాన్యానికి, ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించి సమస్యలు తెలియజేసిన ఇంతవరకు స్పందించలేదని, ఇప్పటికే అనేకమంది విశ్రాంతి ఉద్యోగులు సమయానికి డబ్బులు అందక అనేక ఇబ్బందులతో చనిపోయారని, ప్రభుత్వ స్పందించి తక్షణమే విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కోసం తీవ్రమైన ఉద్యమం చేస్తామని సారధి కమిటీ నాయకులు యాజమాన్యానికి, ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారధ్య కమిటీ నాయకులు పి. లక్ష్మయ్య, బి ఎన్ రావు, పెద్ది రవీందర్, పి. మనోహర్, ఎం. ఎస్. రావు, పంజాల వెంకన్న, అశోక్ రావు, కోటగిరి వెంకన్న, సోమయ్య, డి. సర్వేశం, ఓం ప్రకాష్, ఈ డి రావు, ప్రసాద్, వై ఉపేందర్ రెడ్డి, సిహెచ్ వెంకట్ రెడ్డి, అజయ్ కుమార్, ఎస్ మధుసూదన్, ఏ.పీ. రావు, టి జగదీశ్వరి దేవి, టి సునీత, వకులాదేవి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మహిళా సాధికారతకు సర్కార్ పెద్దపీట

**కోమటిపల్లి, అయ్యగారిపల్లిలో రూ.20 లక్షలతో మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన**

**భూమిపూజ నిర్వహించిన ఎంపీడీఓ, సర్పంచ్‌లు**

*ఇనుగుర్తి, మే 25, (ప్రభాతవార్త):*

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కార్యకలాపాలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి, అయ్యగారిపల్లి గ్రామాలకు ప్రభుత్వం సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా శక్తి భవనాలను మంజూరు చేసింది. ఒక్కో భవన నిర్మాణానికి రూ.10 లక్షల



చొప్పున నిధులు కేటాయించగా, సోమవారం నాడు కోమటిపల్లిలో ఎంపీడీఓ బండారు పార్థసారథి, స్థానిక సర్పంచ్ మద్దెల బిక్షపతి .. అలాగే అయ్యగారిపల్లిలో స్థానిక సర్పంచ్ మలిశెట్టి శోభన్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ, సర్పంచులు మాట్లాడుతూ..మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ఈ నిధులను కేటాయించిందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ భవనాలు ఎంతో దోహదపడతాయన్నారు. భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాల సమావేశాలు, నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి పనులకు ఈ మహిళా శక్తి భవనాలను వేదికగా మలుచుకోవాలని, వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని వారు ఆకాంక్షి ంచారు. కోమటిపల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి తో పాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, ఏపీఎం కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రమణమూర్తి, ఉప సర్పంచ్ ఇస్లావత్ బాబు, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, వార్డ్ మెంబర్ యాకూబ్, వీఓ ప్రతినిధులు సుహాసిని, శిరీష, సావిత్రి, వివిధ పార్టీల నాయకులు యాకమూర్తి, వెంకన్న, బాలు, రమేష్ అదేవిధంగా అయ్యగారిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, సీసీ బొడ్డు వెంకటేశ్వర్లు, వీఓ ప్రతినిధి మంజుల, వీఓఏ యాకలక్ష్మి ్మ, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగిరేకుల సంజనకు విద్యా ప్రతిభా పురస్కారం...

*బయ్యారం,ప్రభాతవార్త,మే 25.*

బయ్యారం మండల కేంద్రంలో విద్యా ప్రతిభా పురస్కారోత్సవాలు హథి పథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండలం జగ్గతండ గ్రామానికి చెందిన అంగిరేకుల సంజన



పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 567 మార్కులతో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా హథి పథం ఫౌండేషన్ తరపున సంజనను విద్యా ప్రతిభా పురస్కారంతోపాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవస్థాపక అధ్యక్షులు హథిరాం నాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవ్వటానికి వారిని ప్రోత్సహించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు వారిలో సామాజిక స్పృహ,శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకునేటట్లు అవగాహన కల్పించడం,యువతను డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ వారిని పోటీ పరీక్షల వైపు మళ్ళించి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతికిషన్, బొల్లి జయంతి,ఎస్ఐ ప్రశాంత్ బాబు,ఎంఈఓ లక్ష్మణ్ రావు,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో రోడ్డెక్కిన అన్నదాత

**వడ్ల బస్తాలకు నిప్పంటించి, పురుగుమందు డబ్బాలతో రైతుల రాస్తారోకో..!**

**ధాన్యం తరలింపులో జాప్యంపై ఆగ్రహం..**

**మంథనికాటారం ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు..**

**అకస్మాత్తుగా వర్షం వస్తే మా పరిస్థితి ఏంటని అధికారులపై ప్రశ్నల వర్షం..**

**కాటారం, మే 25, ప్రభాతవార్త**

ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ కాటారం మండల రైతాంగం ఆగ్రహోదగ్రులై రోడ్డెక్కింది. సోమవారం కాటారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా గల మంథనికాటారం ప్రధాన రహదారిపై రైతులు పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతూ.. రోడ్డుపై వడ్ల బస్తాలు పోసి, పురుగుమందు డబ్బాలతో బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆగ్రహం కట్టలు తెంచుకున్న కొందరు రైతులు రోడ్డుపై ఉన్న వడ్ల బస్తాలకు నిప్పంటించడంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. రైతుల హఠాత్ ఆందోళనతో ప్రధాన రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆందోళనలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ.. ఐకేపీ, సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సక్రమంగా కొనుగోలు చేయకపోవడంతో కల్లాల్లో, కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తూకం వేసి 20 రోజులు గడుస్తున్నా.. మిల్లులకు తరలించడానికి లారీలు రావడం లేదని వారు ధ్వజమెత్తారు. ధాన్యం రక్షణ కోసం, తరలింపు ప్రక్రియ పూర్తి కావడం కోసం కేంద్రాల వద్దే రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సి వస్తోందని కన్నీరుమున్నీరయ్యారు. ప్రస్తుతం వాతావరణం మేసురు పట్టి ఉందని, అకస్మాత్తుగా వర్షం వస్తే తాము కష్టపడి పండించిన ధాన్యం తడిసి ముద్దవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షం ముంచుకొస్తే తమ పరిస్థితి ఏమిటని, తమకు జరిగే నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే మిల్లులకు లారీలను ఏర్పాటు చేసి ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, కొనుగోళ్ళు త్వరగా పూర్తి చేసి తమను ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.



## మహిళా సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ సరిత

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం మే 25:*

మండలంలోని కోయగూడ గ్రామ పంచాయతీ పరిధి లోని రాంనగర్ గ్రామం లో మహిళ సంఘుల సమావేశల కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మహిళ సంఘం భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం సర్పంచ్ పోరిక సరిత నిర్వహించారు . ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గార గాంధీ వార్డ్ సభ్యులు గద్దె జయకృష్ణ, వంకాయల లత, ఒజ్జల స్వప్న, సందు గోండు సౌందర్యరమేష్, ఐకెపిసిసి సరోజన, వివో అధ్యక్షులు గొర్ల పల్లి సత్యవతి, మహిళలు వివో ఏ అనిల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

*మహబూబాబాద్ టౌన్,మే25,(ప్రభాతవార్త):*

ప్రతి ఒక్కరు నాణ్యమైన న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గంగపుత్ర భవన్‌లో జరిగిన స్త్రీ వారోత్సవాల్లో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యూట్రిషన్ అవేర్‌నెస్ ప్రోగ్రాం, కుకింగ్ పోటీలు, ఏఎంసీ చెకప్ తదితర కార్యక్రమాల్లో



పాల్గొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని జంక్‌ఫుడ్‌ను తగ్గించాలన్నారు. కుకింగ్ పోటీల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యమిత్రుల ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

గార్ల,మే25,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సొమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా తన పదొవ తరగతి 1989-90బ్యాచ్‌కు చెందిన



మిత్రులు ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత కుటుంబ సభ్యులతో కలసి మర్రిగూడెంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంచి ఆరోగ్యంతో భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు సేవలు అందించాలని వారు కోరారు. గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతి హతిరాం నాయక్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్ లతో కలసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, అంబయ్య, వీరన్న, శ్రీనివాస్, మల్లేష్, శంకర్, హుస్సేన్, దుర్గా, పూర్ణ, కోటేశ్వరరావు, శ్రీను, సురేష్, రాములు, మైసయ్య, మౌలానా, వెంకటగిరి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండాలో మహిళా సంఘం భవననిర్మాణానికి భూమిపూజ

బయ్యారం,మే25,ప్రభాతవార్త: బయ్యారం మండలం జగ్గుతండా పంచాయతీలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో దీపిక హాజరై సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణతో కలసి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం వీవో సభ్యులకు భవనం నిర్మించుకోవడానికి రూ.10లక్షలు మంజూరు చేసింది. కాగా సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఐకేపి సిబ్బందితో పాటు మహిళా సంఘ సభ్యులు భూమిపూజ చేశారు. మహిళా సంఘ సభ్యులు



సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి భవన నిర్మాణం చేపట్టనున్నట్లు మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, వార్డు సభ్యులు సావిత్రి, యాకేష్, పావని, స్వాతి, దుర్గారావు, లలిత, కవిత, రాఘవేంద్ర, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల ఉద్యోగులు, మహిళలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్ రూరల్,మే25,ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పర్వతగిరి గ్రామంలో చైతన్య గ్రామ మహిళా సంఘం నూతన వివో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల అనిత వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## లక్ష్మీపురంలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్

### ఇంటింటా విస్తృత తనిఖీలు, సోదాలు

గూడూరు, మే 25, ప్రభాతవార్త మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పేరుతో తొలిసారిగా మండలంలో ఈ గ్రామంలో పోలీసులు తమ తనిఖీల ప్రక్రియ చేపట్టారు. గూడూరు సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 5 గంటల నుండి రెండు గంటలపాటు పోలీసులు ఈ



కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 180 గృహాలలో పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. గుడుంబా, మద్యం, ఇతర చట్ట వ్యతిరేక చర్యలపై దృష్టి సారించారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు, నంబర్‌ప్లేట్లు లేని 15 వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందని, అదేవిధంగా అక్రమంగా నిల్వ ఉంచిన 80 కిలోల నల్లబెల్లం, 25 లీటర్ల గుడుంబా, 20 కిలోల పటిక, 9 మద్యం, బీరు బాటిళ్ల స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు. గుడుంబా తయారు చేసేందుకు సిద్ధం చేసి ఉంచిన 300 లీటర్ల బెల్లం పానకంను పోలీసులు ధ్వంసం చేసినట్లు తెలిపారు. తనిఖీల అనంతరం గ్రామస్తులను సమావేశ పరచి రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి వల్ల సంభవించే దుష్ప్రభావాలు, సిసి కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించి శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులకు సహకరించాలని, గ్రామ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరినట్లు సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు సర్కిల్ పోలీసు బృందం, టిజిఎస్పీ, ఎఆర్ ఫోర్స్ పాల్గొన్నట్లు తెలిపారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవం

గూడూరు, మే 25, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన మహిళా వారోత్సవాలను గూడూరు మండలంలో కూడా ఇక్కడి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. గర్భిణీ స్త్రీలకు అనీమియా పరీక్షలు నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లతో పోషకాల నిచ్చే వంటల పోటీలు, ఫుడ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. పోషణ లోపం లేని సమాజ నిర్మాణం కొరకు పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు మెంబర్ గార్లపాటి శిరీష, వైద్యాధికారి పవన్, ఐసిడిఎస్ సిడిపిఓ, ఎసిడిపిఓ, సూపర్‌వైజర్లు, టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.






## నిరుద్యోగ క్రీడాకారుడి ఆవేదన: అర్పనపల్లి బిడ్డపై వివక్ష ఎందుకు?

### అంబేద్కర్ విగ్రహం సాక్షిగా పోరాట బాట పట్టిన షేక్ షాహిద్..

కేసముద్రం మే 25 ప్రభాతవార్త........ అంతర్జాతీయ వేదికలపై దేశం కోసం పతకాలు సాధించిన క్రీడాకారుడికి సొంత గడ్డపై దక్కాల్సిన గౌరవం ఇదేనా? అని అర్పనపల్లి గ్రామానికి చెందిన అంతర్జాతీయ క్రీడాకారుడు, తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి సోషల్ మీడియా చైర్మన్ షేక్ షాహిద్ ప్రశ్నించారు. నిరుద్యోగ



యువతకు, క్రీడాకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించడంపై నిరసిస్తూ, సోమవారం కేసముద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన తన మిత్రులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా షాహిద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఎన్నికల సమయంలో గెలుపు కోసం మా కష్టం, మా సేవలు కావాలి.. అధికారం రాగానే మమ్మల్ని నిరక్ష ్యం చేయడం ఏ రకమైన ప్రజా పాల? కష్టపడే తత్వం ఉన్న నిరుద్యోగులను రాజకీయ కారణాలతో వేధించడం దుర్మార్గం. ఒక ఉద్యమకారుడి బిడ్డగా, దేశం గర్వించేలా ఆడిన క్రీడాకారుడిగా నాకు కనీస గుర్తింపు ఇవ్వరా?" అని నిలదీశారు.రాజకీయ కక్ష సాధింపులతో ఒక యువకుడి జీవితాన్ని, క్రీడా కెరీర్‌ను బలి చేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. "ప్రభుత్వ హామీలను నమ్మి, రాత్రింబగళ్లు శ్రమించిన యువతను నట్టేట ముంచడం మీ మార్కు రాజకీయమా?" అని ప్రశ్నించారు.సొంత ఊరి బిడ్డగా, కష్టాల్లో ఉన్న యువకుడిగా తనకు న్యాయం చేయమని వేడుకుంటున్నా ఎవరూ స్పందించకపోవడంపై ఆయన ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, కాలయాపన తప్ప ఫలితం లేదని, అందుకే అంబేద్కర్ విగ్రహం సాక్షి గా తన ఆవేదనను వెళ్లగక్కుతున్నానని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి, తనకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఉద్యోగ అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాన్ని ఉధృతం చేస్తానని షాహిద్ హెచ్చరించారు.

## ఫోటోగ్రాఫర్ కరుణాకర్‌కు నివాళి

కేసముద్రం, మే 25, ప్రభాత వార్త కేసముద్రం కు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఇనుముల కరుణాకర్‌కు మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల కరుణాకర్ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం స్థానికంగా ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో ఫోటోగ్రాఫర్ మిత్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కరుణాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ శాంతి కోసం మోనం పాటించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ కరుణాకర్ మృతి ఆయన కుటుంబానికి, మండల ఫోటోగ్రాఫర్లకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్ కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# పోషక విలువలు గల ఆహారాన్ని బాల్యానికి అందించి బలోపేతం చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు సమతుల్యమైన, పోషక విలువలు గల ఆహారం అందించి బాల్యాన్ని బలోపేతం చేయడం అంగన్వాడీ కేంద్రాల ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో తొలి రోజు సోమవారం ఐడీఓసీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సే నో టు జంక్ ఫుడ్ అనే నినాదంతో ప్రత్యేక ఫుడ్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు మరియు ఇతర పోషకాహార పదార్థాలతో తయారు చేసిన పిండి వంటలను ప్రదర్శిస్తూ వాటి పోషక విలువలను వివరించారు. ఈ స్టాల్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి వివిధ వంటకాల తయారీ విధానం, వాటి పోషక ప్రయోజనాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ…మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి అనే నినాదంతో సోమవారం నుండి ఈ నెల 30వ తేదీ వరకు మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన, సమతుల్య ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. బయట మార్కెట్లో లభించే జంక్ ఫుడ్‌ను చిన్నపిల్లలకు ఇవ్వకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న తాజా కూరగాయలు, ఆకుకూరలు, ధాన్యాలు వంటి పోషకాహారాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు ఈ దిశగా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళలు, చిన్నపిల్లల కోసం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఆయాలు, టీచర్లు మరియు పిల్లల తల్లిదండ్రుల కోసం వంటల పోటీలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో "నాకాబంది".. ముఖ్య కూడళ్లలో వాహనాల తనిఖీలు

### కమీషనరేట్ పరిధిలో ఏకకాలంలో నిర్వహణ..

### సిటీలోని కూడళ్లలో రహదారుల దిగ్బంధం..

### ఒక్కసారి ఖంగుతిన్న వాహన దారులు..

### డిసిపి స్థాయి అధికారి పాల్గొనడంలో అర్థంకానీ ఆంతర్యం

వరంగల్ క్రైం మే 25 ప్రభాతవా



గ్రేటర్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏకకాలంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. సిటీలోని ప్రతి ముఖ్య నాలుగు రోడ్ల కూడళ్ళలో రహదారులు నిర్బంధం చేశారు. ద్విచక్ర వాహనాలు గూడ్స్ ప్యాసింజర్ ఆటోలు కార్లను తనిఖీల కోసం కూడల్లవద్ద సుమారు 30 మంది వరకు సిబ్బంది అధికారులు పాల్గొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ తరహా నాకాబంది పేరుతో తనిఖీలు లేకపోవడం గమనించదగ్గ విషయం. సరైన పత్రాలు లేని కొన్ని వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. మరి కొంత మంది వాహనదారులకు జరిమాన విధిస్తూ సీట్ బెల్టు హెల్మెట్ ఇతరత్రా నియమాలు పాటించని వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉన్నట్టుండి నగరం పోలీసుల హస్తగతమైన వాతావరణం అనిపించడంతో వాహనదారులు భేంబేలెత్తి పోయారు. మద్యం సేవించి రోడ్ ఎక్కిన మందుబాబులకు, వ్యక్తులకు పోలీసు అధికారులు చుక్కలు చూపించారు. పెద్ద వాహనాలు ఖరీదైన కార్ల రవాణా వాహనాలను అణువనువు గాలించారు. అకస్మిక తనిఖీల్లో డిసిపి స్థాయి అధికారి పాల్గొనడం పలు అనుమానాలకు దారితీసింది. అధికారులు ఏకకాలంలో తనిఖీల్లో పాల్గొనడం ఆంతర్యం ఏమిటన్న ప్రశ్నలు వినిపించాయి. పోలీసుల తనిఖీలను ముందస్తు దూరంగా గమనించిన కొందరు వాహనదారులు పక్కదారులను ఎంచుకొని తప్పించుకునే ప్రయత్నం చేశారు. అనికొకుండా కుటుంబ సమేతంగా బయటకు వచ్చిన వాహనదారులు కొంతమేరకు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఎరక్కపోయి వచ్చి ఇలా ఇరుక్కు పోయామని తలలు పట్టుకున్న వాళ్ళు లేకపోలేరు. మొత్తానికి సాయంకాలం నగరంలో పోలీసులు చేపట్టిన తనిఖీలు వేడిని పుట్టించడం చర్చనీయాంశంగా మారింది.





# ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్‌లో అగ్నిప్రమాదం

### ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

### పూర్తి స్థాయి విచారణకు ఆదేశాలు...

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ సమీపంలోని ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు తక్షణ చర్యలు చేపట్టారన్నారు. అనంతరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు వేగంగా స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారన్నారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. అయితే ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ అనంతరం వెలుగులోకి రానున్నాయి. వారి వెంట కాటారం డీఎస్పీ అమరగాని సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పవన్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఎల్ అండ్ టీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కాళేశ్వరం పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా ఉచిత ఎగ్జిబిషన్

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆటవస్తువులు, వినోద కార్యక్రమాలు విశేషంగా ఆకర్షణీయంగా మారాయి. పుష్కరాలకు విచ్చేస్తున్న కుటుంబాలతో పాటు వచ్చిన చిన్నారులు ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ఆట వస్తువులతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతున్నారు. ఈ వినోద కార్యక్రమాలు పిల్లలకు ఆనందాన్ని పంచడమే కాకుండా, పుష్కరాల సందడిని మరింత ఆహ్లాదకరంగా మారు మారుస్తున్నాయి. జిల్లా కలెక్టర్ రాహుల్ శ చిన్నారుల భద్రత, సౌకర్యాల దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు వినోదాన్ని కూడా అందించేందుకు ఈ ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# ఈనెల 28న జరగాల్సిన యుజీ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించాల్సిన యూజీ పరీక్షలు బక్రీద్ పండుగ సందర్భంగా వాయిదా వేయబడినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడినపరీక్షను జూన్ 3వ తేదీ (బుధవారం) నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలు, పరీక్ష సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని, మిగిలిన పరీక్షల షెడ్యూల్ యథాతథంగా కొనసాగుతుందని తెలిపారు.

# గిద్దె ముత్తారం సర్పంచ్ ఔదార్యం

### ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

చిట్యాల, మే 25 ప్రభాతవార్త:



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామ సర్పంచ్ బుర్ర చంద్రకళ రవీందర్ ఉపాధి కూలీలకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో సర్పంచ్ చంద్రకళ రవి కూలీలకు దాహార్తిని తీర్చేందుకు తన సొంత ఖర్చులతో మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం పట్ల కూలీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ రవీందర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలందరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన వివరాలను గ్రామపంచాయతీలో తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొమండ్ల లలిత నరసింగం, బొమ్మ నవీన్, ఓదెలు, కారోబార్ సంపత్, సముద్రాల రాజశేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశా వర్కర్లు, కూలీలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల భవనాలకు భూమిపూజ

చిన్నగూడూరు, మే25, ప్రభాతవార్త:



చిన్నగూడూరు మండలకేంద్రంలో సోమవారం మహిళా సంఘాల భవనాలకు ఎంపీడీవో సుజాత భూమి పూజ చేశారు. భవ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఎంపీవో రజిని, ఏపిఎం నర్సింహారావు, సర్పంచ్ బత్తుల రమేష్, వార్డు సభ్యులు శేఖర్, సుమన్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సుధగాని నగేష్, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

# ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం

### రూ. 1.48 కోట్ల ఆస్తి నష్టం..!

### కేసు నమోదు చేసిన మహాదేవపూర్ పోలీసులు

మహాదేవపూర్, మే 25, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామ శివారులో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికంగా ఉన్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కంపెనీ గెస్ట్ హౌస్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి, లోపల ఉన్న విలువైన సామాగ్రి అంతా బూడిదైంది. ఆదివారం మధ్యాహ్నం ఈ ప్రమాదం జరిగింది. గెస్ట్ హౌస్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో లోపల ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నీచర్, ఇతర విలువైన పత్రాలు పూర్తిగా కాలిపోయాయి. వీటితో పాటు అక్కడ నివసిస్తున్న కంపెనీ సిబ్బందికి చెందిన వ్యక్తిగత సామాన్లు, బట్టలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1,48,11,795/ (ఒక కోటి నలభై ఎనిమిది లక్షల పదకొండు వేల ఏడు వందల తొంభై ఐదు రూపాయలు) ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై ఎల్ అండ్ టీ గెస్ట్ హౌస్ ఇన్‌చార్జ్ తపాస్ కుమార్ నాయక్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ ఎస్.ఐ కె. పవన్ కుమార్ కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## పత్తికుంటపల్లెలో ప్రకృతి కన్నెర్ర



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని పత్తికుంటపల్లె, గాలిపెల్లి,రేపాక తదితర గ్రామాల్లో సోమవారం సాయంత్రం ప్రకృతి కన్నెర్ర జేసింది.గాలి వాన బీభత్సం ప్రజలను భయాందోళనలకు గురిచేసింది.భారీ వర్షం ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగి,పలు ఇళ్లకు నష్టం కలిగించింది.పత్తికుంట పల్లె గ్రామానికి చెందిన ఇరుమళ్ల ఆంజనేయులు రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది.అంతే కాకుండా ట్రాక్టర్ పై వెళ్తున్న అదే గ్రామానికి చెందిన చింతలపెల్లి సత్యారెడ్డిపై చెట్టు విరిగి పడటముతో తీవ్ర గాయాల పాలయ్యాడు.విద్యుత్ స్తంబాలు విరిగి పడటముతో కరెంట్ సరఫరా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.పంట పొలాలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రములో ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది.గాలిపెల్లి గ్రామానికి చెందిన మంత్రి రాయమల్లు కు చెందిన ట్రాక్టర్ పై చెట్టు కూలడముతో ధ్వంసమైంది.విద్యుత్ స్థంబాలు విరిగి పడ్డాయి.అధికారులు పరిస్థితిని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు

## వల్లంపట్లలో మహిళా వారోత్సవాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్ల అంగన్వాడీ మూడవ కేంద్రములో సోమవారం మహిళా వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్ ఆధారిత ఆహారపదార్థాలను ఉపాధ్యాయురాలు దొడ్ల రేఖ ప్రదర్శనకు ఏర్పాటు చేశారు.అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వంటకాల తయారీ గూర్చి వివరించారు.గర్భిణులకు గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పౌష్టికాహారం,రక్తహీనత నివారణ, సమతుల్య ఆహారం, ఆహార వైవిధ్యం మరియు జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఆరోగ్య శాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఏ ఎన్ సీ చెకప్ మరియు ఎనీమియా పరీక్షల గూర్చి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ఆశా కార్యకర్త మల్లమారి రేణుక,ఏ ఎల్ ఎం ఎస్ కమిటీ సభ్యులు,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో పర్యటించిన హిమాన్షు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సిరిసిల్ల పట్టణంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ తనయుడు హిమనీష్ సోమవారం చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన జి20 లోగో, కేటీఆర్ ఫోటో నేసిన వస్త్రాలను పరిశీలించారు.



## లారీని ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి ఒకరికి గాయాలు

**మోతె, మే 25 ప్రభాత వార్త**



...మండల పరిధిలోని రాఘవపురం స్టేజి వద్ద సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం ద్వారకానగర్‌కు చెందిన రామ్ శెట్టి వెంకట కిషోర్, రామ్ శెట్టి వెంకటరమణ (63), రామ్ శెట్టి వెంకాయమ్మ (70) హైదరాబాద్ నుంచి కారులో ఖమ్మం వెళ్తున్నారు. ఈ క్రమంలో ళ్ళ్హ్ర పురం క్రాస్ రోడ్ సమీపంలో ముందుగా వెళ్తున్న లారీని వారి కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందగా, వెంకాయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదంలో రామ్ శెట్టి వెంకట కిషోర్ గాయపడినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. రామ్ శెట్టి వెంకట కిషోర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు

## వడదెబ్బ తగిలి ఆర్టీసీ కండక్టర్ మృతి

**మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



వడదెబ్బ తగిలి పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ బి. శంకర్ మృతి చెందినట్లు ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి. హెచ్. రామచందర్ స్థానిక ప్రభాతవార్త కు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే పరకాల డిపోకు చెందిన కండక్టర్ బి. శంకర్ సోమవారం ఉదయం భద్రాచలం డ్యూటీ కి వెళ్లి తిరిగి వచ్చుచుండగా వడదెబ్బ తగిలి కొత్తగూడెం ఎక్స్ రోడ్ వద్ద మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాల సమయంలో కుప్పకూలి బస్సులో పడిపోవడంతో వెంటనే స్థానిక ప్రభుత్వ హాస్పటల్ కు చేర్చడమైంది. చికిత్స జరుగుతుండగానే చనిపోవడం జరిగిందని సి.హెచ్.రామచందర్ తెలియజేశారు. కండక్టర్ బి. శంకర్ పర్కాల డిపోలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో సెక్రటరీగాను, రీజినల్ ట్రెజరర్ గాను పనిచేస్తున్నాడని, శంకర్ మృతి తమ యూనియన్ కి తీరని లోటు అని, అందరికీ మంచి చేసే శంకర్ విధులు నిర్వహిస్తూ అకాల మృతి చెందడం ఆర్టీసీ కార్మికులందరినీ శోకసముద్రంలో ముంచిందని, వారి కుటుంబానికి తమ యూనియన్ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని సి.హెచ్. రామ్ చందర్ తో పాటు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు ఉపేంద్ర చారి, టి ఎల్లయ్య, బొడ్డు బాబురావు, ఎన్ శ్రీనివాస్, కుమార్, కృష్ణమూర్తి, వై శ్రీనివాస్ లతోపాటు రీజియన్ లోని అన్ని డిపోల ఎస్ డబ్ల్యూ ఎఫ్ కమిటీల నాయకులు శంకరన్న కుటుంబానికి జిల్లా కమిటీ అండదండలు ఉంటాయని, శంకరన్న కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేస్తూ శంకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ శంకరన్నకు విప్లవాభివందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. వారితోపాటు రీజియన్ లోని వివిధ సంఘాల నాయకులైన సిహెచ్ జితేందర్ రెడ్డి, ఎస్ కె వై పాషా ఎం ఎస్ రావు, ఆర్ వి గోపాల్, ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి.ఎస్ పాణి చొల్లేటి కిరణ్ తదితరులు శంకర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

## కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మృతి

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కొమ్మిడి కోదండ రామ్ రెడ్డి కుమారుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోమవారం అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని మలక్ పేట్ సగృహంలో మృతి చెందారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ బాధ్యతలు నిర్వహించారు నిర్వహించారు. గ్రామంలో ప్రభాకర్ రెడ్డి కి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి, ఆయన మృతి పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గుమరణలోటని అన్నారు

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీఠ



**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**

దివ్యాంగుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా సోమవారం గ్రామంలోని దివ్యాంగులను, దివ్యాంగుల సంఘాలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఆత్మగౌరవంతో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డ్ సభ్యులు తోర్పునూరి రవి గౌడ్,పొట్ట మంగమ్మ, కార్యదర్శి రాణి, మహిళా సంఘం అధ్యక్షురాలు కావటి వరమ్మ, కొమ్ము స్వప్న,విబికే పుష్ప, సుమలత మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీరప్ప ఆలయంలో నేతల ప్రత్యేక పూజలు

**బీబీనగర్, మే 25 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లక్ష్మి దేవిగూడెం గ్రామంలో సోమవారం శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల శ్యామ్ గౌడ్ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి దేవిగూడెం సర్పంచ్ కొక్కలగొండ బాను సుధాకర్, ఉపసర్పంచ్ జెల్లల మహిపాల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,రాఘవాపురం సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్, కొక్కలగొండ బాలయ్య,దొడ్డ బిక్షపతి,కొక్కలగొండ యాదగిరి,సోమ ముత్యాలు, సోమ గోపాల్, సామల ప్రవీణ్ రెడ్డి, కాసుల రఘునందన్, పల్లా భాస్కర్ రెడ్డి, ఎండి మొయిన్, కాసుల అజయ్ గౌడ్, వార్డ్ సభ్యులు, కురుమ సోదరులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## భీమన్న సేవలో కెటిఆర్ తనయుడు హిమాన్ష్

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమన్నను సోమవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తనయుడు హిమాన్ష్ దర్శించుకున్నారు. వేములవాడకు చేరుకున్న హిమాన్ష్‌కు టిఆర్ఎస్ నాయకులు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం వేదోక్త ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గుర్తు తెలియని మహిళ మృతి

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. మృతురాలి వయస్సు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పట్టణ సిఐ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఎండ తీవ్రత కారణంగా మృతి చెందినట్లు భావిస్తున్నామని పేర్కొన్నారు. మృతురాలు గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు ఉంటే వెంటనే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని, లేకపోతే 8712656413 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలు.





**మంగపేట మే25, ప్రభాతవార్త.**
మంగపేట మండలం లోని కమలాపురం గ్రామంలో ఉన్న కవ్వాలకుంట పరిధిలో ని ఉడుగుల సాంబయ్య, రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్ ను పగులగొట్టి దానిలోని కాపర్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మంగపేట మండలం కమలాపురం లోని సాంబయ్య అనే కౌలు రైతు పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లోని కాపరు వైరు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్ళగా ట్రాన్స్ ఫార్మర్ ను పగులకొట్టి ట్రాన్స్ఫార్మర్ ను కింద పడేసి ఉంది దానిని పరిశీలించగా ట్రాన్స్ఫార్మర్ లోపల ఉన్న కాపర్ వైరును దొంగతనం చేసినట్లు గుర్తించారు. గతంలో కూడా దొంగలు ఇదే విధంగా జరిగిందని రైతులు తెలిపారు ఈ విషయంపై బాధిత రైతులు వేమా చలపతిరావు, కరెంటు మల్లయ్య, కదురు మల్లేష్, భూక్యా రాజు, గాజర్ల సంతోష్ సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అర్హులైన పింఛన్‌దారులు నూతనంగా దరఖాస్తు చేసుకోవాలి

### గతంలో తిరస్కరించిన ఫారాలు చెల్లవు.
### మళ్లీ అప్లై చేయాలని సూచన.
### పసర పంచాయతీ కార్యదర్శి కే. సతీష్.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**
పసర గ్రామంలో ప్రభుత్వ పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారులంతా నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సతీష్ సూచించారు. గతంలో పింఛన్ కోసం అప్లై చేసుకున్న వారి దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అవి చెల్లవని, మళ్లీ నూతనంగా అప్లై చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళ పింఛన్లకు అర్హత ఉన్న వారు స్థానిక గ్రామ పంచాయతీ



కార్యాలయంలో లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వయస్సు ధృవీకరణ పత్రాలు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌తో దరఖాస్తు చేయాలి. గతంలో రిజెక్ట్ అయిన వారు కూడా అర్హత ఉంటే తిరిగి అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. పింఛన్ మంజూరులో పారదర్శకత కోసం నూతన విధానం అమల్లోకి తెచ్చినట్టు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. పూర్తి వివరాలకు పసర గ్రామ పంచాయతీ ని సంప్రదించాలని సూచించారు.

# ముస్లింల కబరస్తాన్ మజీద్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : :**
మండలం లోని లక్ష్మీదేవిపేట వక్ బోర్డ్ భూములకు రక్షణ లేకుండా పోవడంతో ముస్లింలందరూ ఆందోళన కు గురవుతున్నామని కబరస్తాన్, మజీద్ చెందిన పవిత్ర వక్ బోర్డ్ ఆస్తులను కొందరు వ్యక్తులు అక్రమంగా స్వాధీనం చేసుకొని నిర్మాణాలు చేపట్టడం, వెంచర్లుగా మార్చి, విక్రయాలకు పాల్పడడం ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందనీ మసీద్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు..ముస్లింల కబరస్తాన్ భూమిని 1995వ సంవత్సరంలో లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన తక్కల్లపల్లి శ్రీనివాసరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా సొంత భూమిని ముస్లిం కులస్తులకు సర్వేనెంబర్ 4, 5 లలో 0.20 గుంటలు భూదానం కింద ఇచ్చారని ఆ భూమిలో ముస్లిం కులస్తులు ఎవరు చనిపోయిన ఆ స్థలంలోనే ఖననం చేసుకుంటున్నామని, అట్టి స్థలంలోనే మసీదు నిర్మించుకొని దైవ ప్రార్థనలు చాలా కాలం నుండి చేసుకుంటున్నామన్నారు. మజీద్, ఖబరస్తాన్ అభివృద్ధి కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోగా వక్ బోర్డులో నమోదు అయి నిధులు కూడా మంజూరు అయినాయన్నారు. ఇటీవల మంత్రి సీతక్క వచ్చి మసీదును ప్రారంభించగా, మాకు భూదానం ఇచ్చినప్పటినుండి అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ ఇచ్చి తీర్మాన కాపీలు కూడా ప్రజల సమక్షంలో ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి భూమిని 28. 8 .2025 న అక్రమంగా తప్పుడు కాగితాలు సృష్టించి పట్టా చేసుకొని కోర్టు ద్వారా గుండపనేని పద్మజ భర్త సురేష్ రావు ,దగ్గు విజయ భర్త హనుమంతరావు కొంతమంది తప్పుడు ఆలోచనతో బెదిరిస్తూ, ఇబ్బంది పెడుతున్నారాని, ముస్లిం కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తూ కులాన్ని అవమానపరచడంతో మేము అందరం




భయాందోళనలతో జీవనం కొనసాగిస్తున్నామన్నారు. కాగా కబరస్తాన్ ,మసీద్ భూములు తెలంగాణ రాష్ట్ర వర్ఫ్ బోర్డ్ రిజిస్ట్రేషన్ నెంబర్ టీఎస్ 07 2 0 ఎం హెచ్ డి 059 జి ఆర్ 002 నమోదయి ఉన్నదని తెలిపారు. మాకు కేటాయించిన భూమిలో లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన కొంతమంది ఇటీవల దౌర్జన్యంతో ఖబరస్థాన్ భూమిలో మట్టిపోసి చదును చేసి చెట్లను పీకి వేసి పైపులు వేసినారని, కోర్టు ఆర్డర్లో ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదని నోటీసులు ఇచ్చారని, హైకోర్టు ట్ర 6581 ఫ 2026 ద్వారా స్టేటస్కో ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ముస్లింల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,మదీనా మజీద్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ తెలిపారు.

# మహిళా సాధికారతే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామైక్య సంఘ భవనాలు మహిళల భవిష్యత్తుకు బలమైన పునాది'**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతిలో భాగంగా గ్రామీణ మహిళల అభ్యున్నతికి, స్వయం సమృద్ధికి, ఆర్థిక బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా వెంకటాపూర్ మండలంలో ఈరోజు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైందనీ ఏపీఎం పి ధర్మేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని 32 గ్రామైక్య సంఘాలకు గాను 21 గ్రామైక్య సంఘాల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమాలు ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడ్డాయని తెలిపారు. మల్లయ్యపల్లి 1, అడవి రంగాపూర్‌లో 1,చక్రవర్తిపల్లిలో 1, లక్ష్మీదేవిపేటలో 2,నర్సింగాపూర్‌లో 1నల్లగుంటలో 1,ఎల్లారెడ్డిపల్లిలో 1,పాలంపేటలో 2, రామంజాపూర్‌లో 1,నారాయణ గిరిపల్లిలో 1, కేశవాపూర్‌లో 3, సింగరకుంటపల్లిలో 1,పాపయ్యపల్లిలో



1,ఇంచెంచెరువుపల్లిలో - 1,జవహర్‌నగర్‌లో 1, గ్రామాల భవనాలకు భూమి పూజ చేశారని తెలిపారు. గ్రామీణ మహిళల కలలకు రూపం ఇస్తూ,. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణావకాశంతో మహిళా సంఘాలకు సొంత గృహం లభించబోతుందని అన్నారు. ఈ భవనాలు మహిళా సంఘాలకు పరిపాలనా కేంద్రాలుగా, అభివృద్ధి వేదికలుగా, ఆత్మవిశ్వాస నిలయాలుగా మారనున్నాయి. ఇక్కడ మహిళలు పొదుపు సమావేశాలు, బ్యాంకు లావాదేవీలు, ఉపాధి శిక్షణలు, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన సదస్సులు సమర్థవంతంగా నిర్వహించుకోగలుగుతారనీ ఏపీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, స్పెషల్ ఆఫీసర్, నిబిళీ తిశిదీ , మండల మహిళా సమాఖ్య తిశిలీ , సీసీలు, జువీ లీడర్లు, సభ్యులు, జువీతిలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వాడబలిజ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**ప్రభాత వార్త ఏటూరునాగారం మే 25:**
తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గార ఆనంద్ ఆధ్వర్యంలో 26 జెండ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ బలిజ సంఘ నాయకులు సభ్యులు రామన్నగూడెం రోడ్ నుండి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి వై జంక్షన్ లో జెండ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక బిర్ పంక్షన్ హాల్ నందు ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర ఉపాఅధ్యక్షులు గార ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్ రాష్ట్ర సలహాదారు మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లిఖార్జునరావు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గోదావరి సొసైటీ లు ,ఇందిరమ్మ ఇల్లు ,సబ్సిడీ లు గోదావరి ప్రాంతాల లో ఉన్నటువంటి వాడబలజ కులస్తుల కు కేటాయించాలని , ప్రత్యేకక్యాంపులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాఅధ్యక్షు లు గగ్గురిరమణయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్ రాష్ట్ర కోశాధికారి బోట రమణయ్య సలహాదార్లు గార పోషాలు రాష్ట్ర యూత్ అధ్యక్షుడు బొల్లె ఆదినారాయణ ములుగు జిల్లా అధ్యక్షుడు మహేశ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు తోట ప్రశాంత్ మండల అధ్యక్షులు అంగాలా వీరన్న నాగార్జున రాంప్రసాద్ ఎర్రవుల ప్రేమ బొల్లె సునీల్ గగ్గురి ఖాదర్ బాబు ఆత్మ కమిటీ చైర్మన్ కర్ల అరుణ మాజీ వైస్ ఎంపీపీ అల్లి కమల, సూరిబాబు మాజీ ఉప సర్పంచ్ లు సూర్యం సతీష్ గారు సొసైటీ డైరెక్టర్ లు కార్ల శ్రీను మేకలబోయిన సాంబశివరావు జిల్లా నాయకులు అధికార ప్రతినిధి కళల రాంబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ సురేశ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

